మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు... విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891-2560004

విజయభాను

Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 15-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 05 పేజీలు : 8 వెల : 1 రూపాయి

ప్రజా ప్రయోజనాలకోసమే ఆనాడు

ఉద్యమించా

ఒక ప్రాజెక్టులో మరో ప్రాజెక్టు కట్టడం తప్పు

ప్రజాహితం కోసం నిరంతరం శ్రమిస్తా

బాబ్లీ వివాదం రాజకీయం చేస్తున్నారు

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

కర్నూలు: బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళన అంశంపై తనకు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోందని, తానెక్కడా అన్యాయం చేయలేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

తనకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అంశాన్ని ప్రస్తావించారు. సమైక్యాంధ్రలో బాబ్లీ ప్రాజెక్టుపై మరో ప్రాజెక్టు కడితే ఉత్తర తెలంగాణ ఎడారిగా మారిపోతుందని, ఆ ప్రాజెక్టు కట్టడానికి వీల్లేదని ఉద్యమించామని గుర్తు చేశారు. ఒక ప్రాజెక్టులో మరో ప్రాజెక్టు కట్టడం తప్పని నిరసన తెలిపేందుకు వెళ్లామని అన్నారు.

ఎనిమిదేళ్ల క్రితం తాము ప్రాజెక్టు వద్దకు వెళ్తే.. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోనే అరెస్టు చేశారని వివరించారు. ఎన్నోవిధాలుగా ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నించారని చెప్పారు. అంతే తప్ప తానేమీ తప్పు చేయలేదని వివరించారు. పోలీసులు తమను కావాలనే అరెస్టు చేసి తీసుకెళ్తే..

ఏం చేస్తారో చేయండని ఆ రోజే నిర్మొహ మాటంగా చెప్పానని సీఎం గుర్తు చేశారు. కేసులు పెట్టామని ఒకసారి, పెట్టలేదని మరోసారి చెప్పి బలవంతంగా ఒక ప్రత్యేక విమానంలో తీసుకొచ్చి హైదరాబాద్‌లో వదిలిపెట్టారన్నారు.

ఇప్పుడేమో నోటీసులు పంపామని,

తరువాయి 2లో..

చంద్రబాబుకు నాన్‌బెయిలబుల్ వారెంట్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పాటు మరో 14 మందికి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా 2010లో చేసిన పోరాటానికి గాను ఈ వారెంట్‌ను మహారాష్ట్రలోని ధర్మాబాద్ మెజిస్ట్రేట్ కోర్టు ఇచ్చింది.

చంద్రబాబును కోర్టులో హాజరుపరచాలంటూ ఆదేశాలు జారీచేసింది. ఈ నెల 21లోగా చంద్రబాబుతో పాటు మిగతా వారూ హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ఉదయం నుంచే ఇలాంటి ఊహాగానాలు విన్పిస్తున్నప్పటికీ తాజాగా సీఎం చంద్రబాబుకు నోటీసులు రావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

2010లో మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. 40 మంది ఎమ్మెల్యేలతో కలిసి అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు నాయుడు తెలంగాణ సరిహద్దుదాటి మహారాష్ట్రలోని

తరువాయి 2లో..

దేశభక్తికి అచ్చమైన నిదర్శనం ముస్లింలే

ఇండోర్: దావూదీ బోరా వర్గీయుల దేశభక్తి భారతీయులందరికీ ఆదర్శమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని బోరా వర్గానికి చెందిన ఓ మసీదులో ఆయన ప్రసంగిస్తూ.... బోరా సమాజం శాంతి సందేశంతో జీవిస్తుంది. ఈ శాంతి సందేశమే ప్రపంచం నుంచి మన దేశాన్ని ప్రత్యేకపరుస్తుంది. బోరా సమాజం దేశభక్తి భారతీయులందరికీ ఆదర్శం. సయ్యద్నా ముఫ్దాల్ సైపుద్దీన్ సైతం తన ప్రసంగాల్లో మాతృభూమిని ప్రేమించాలని బోధిస్తారు... అని పేర్కొన్నారు. ఇమామ్ హుస్సేన్ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం నిర్వహించే ఆశారా ముబారకా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఇవాళ ఇండోర్ వచ్చారు. ఆశారా ముబారకాతో ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ కాలాన్ని మహ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ గౌరవార్థం ఆయనకు అంకితం చేస్తారు.

కాగా తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బోరా వర్గీయులతో సన్నిహిత సంబంధాలు ఉండేవని ప్రధాని గుర్తు చేసుకున్నారు. బోరా వర్గీయులు తన కుటుంబ సభ్యులు అని పేర్కొన్నారు. కాగా ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఆయన బోరా మతపెద్ద సయ్యద్నా ముఫ్దాల్ సైపుద్దీన్‌ను కూడా కలుసుకున్నారు. ప్రధానితో పాటు మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా పాల్గొన్నారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ ఇండోర్ పర్యటనకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది. మైనారిటీకు మోదీ వ్యతిరేకమంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం

తరువాయి 2లో..

చిన్నశేషవాహనంపై

శ్రీవారి విహారం

తిరుమల: అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు, కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరుడి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. తొలి వాహన సేవలో భాగంగా గురువారం రాత్రి ఉభయ దేవేరులతో కలిసి మలయప్పస్వామి పెద్దశేషవాహనంపై విహరించారు. శుక్రవారం ఉదయం స్వామివారు చిన్న శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అల వైకుంఠములో

తరువాయి 2లో..

చంద్రబాబుకు నోటీసులు

ముమ్మాటికీ తప్పే

- ప్రజాపోరాటాలపై కేసులు సరికాదు
- ఎపిసిసి చీఫ్ రఘువీరా

అనంతపురం: బాబ్లీ ప్రాజెక్టు కేసులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మహారాష్ట్ర ధర్మాబాద్ కోర్టు నోటీసులివ్వడాన్ని ఏపీసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి తప్పుబట్టారు.

బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి అధినేత చంద్రబాబు చేసిన పోరాటంపై కేసులు పెట్టడం, నోటీసులు జారీ చేయడం ముమ్మాటికీ తప్పేనని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపోరాటాలు చేస్తే కేసులు పెట్టడం సరికాదని, ఏపీలోనూ ఉద్యమాల్లో పాల్గొన్న వారిపై కేసులు ఎత్తివేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్

తరువాయి 2లో..

Engineer's Day Greetings
భారతీయ ఇంజనీరింగ్ రంగానికి ఊపిరి పోసిన
మహామేధావి అంతర్జాతీయ స్థాయిలో
భారత జాతిని నిలిపిన మహనీయుడు
డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా భావి భారత ఇంజనీర్లకు
ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
Bharat Rathna
SRI MOKSHAGUNDAM VISWESWARAYYA
1860-1962
ENGINEER'S OFFICE
ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM.

ఇంజనీరింగ్ డే శుభాకాంక్షలు
ఇంజనీరింగ్ రంగంలో
పితామహులుగా పేరుగాంచిన
భారతరత్న అవార్డు గ్రహీత
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా
VUDA నుండి VMRDA గా రూపాంతరం చెందిన సంస్థ
ఇంజనీర్లకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
ఇంజనీర్స్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది
విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (VMRDA)

#1 CATEGORY GRADED AUTONOMY BY UGC
GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM • HYDERABAD • BENGALURU
NAAC A+ Grade
9th Convocation
15th September, 2018
Hearty Welcome
Prof. Balram Bhargava
Director General
Indian Council of Medical Research (ICMR)
For Live Programme: www.gitam.edu

అరెస్టు వారెంట్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది : అశోక్ గజపతిరాజు

విజయనగరం : బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో సిఎం చంద్రబాబు నాయుడుకి అరెస్టు వారెంట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అరెస్ట్ వారెంట్‌పై స్పందించిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. విజయనగరం అశోక్ బంగ్లాలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ నోటీస్ లేకుండా సీఎంకు అరెస్ట్ వారెంట్ ఇవ్వడం బిజెపి కక్ష సాధింపు చర్యని అన్నారు. అక్రమ కట్టడాలలో బాబ్లీ ఒక్కటని తెలిపారు. అక్రమ కట్టడాల్ని బయట పెట్టాలి అన్న లక్ష్యంతో ఆనాడు సిఎంతో కలిసి తాము కూడా వెళ్లామని తెలిపారు. తమను బాసర దాటిన తర్వాత మహారాష్ట్ర పోలీస్‌లు అరెస్ట్ చేసి దర్మబాద్‌లో మూడు, నాలుగు రోజులు పెట్టారని చెప్పారు. అక్కడ ఉన్న రైతులు తమకు మౌలిక సదుపాయాలు కల్పించారని, అక్కడ రైతుల మానవత్వం చూడలేని మహారాష్ట్ర పోలీసులు తమ శాసన సభ్యులు, నాయకులను బాగా కొట్టారని తెలిపారు. తమను ఔరంగాబాద్ జైల్ కి తరలిస్తున్నామని చెప్పి, తమ సెల్ ఫోన్‌లను అన్ని తీసుకొని ఒకే వ్యాన్ లో క్రిమినల్స్‌లా తీసుకువెళ్ళారని పేర్కొన్నారు. దారుణంగా మహారాష్ట్ర పోలీస్‌లు తమ పట్ల ప్రవర్తించారని చెప్పారు. తమను జైల్ కి కాకుండా విమాన ఆశ్రయానికి తీసుకువెళ్ళి తమ మీద కేసులేవీ లేవని, వెళ్ళిపొండి అని చెప్పడంతో అందరినీ బలవంతంగా విమానం ఎక్కించి హైదరాబాద్ కి తీసుకువచ్చారని తెలిపారు. అప్పుడు కేసు కొట్టేశామని చెప్పి, ఇప్పుడు కేసు ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుకు వారెంట్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. బాబ్లీ ఘటనలో మరి నన్నెందుకు తప్పించారు? అని ఈ సందర్భంగా ఆయన కేంద్రానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి సూటిగా ప్రశ్న సంధించారు. ఈ వ్యవహారం మొత్తం బిజెపి రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. ప్రధాని మోదీ, అమిత్‌షా ఇలాంటి పాతకేసులను తిరగదోడటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ప్రత్యేక హెూదా ఇస్తానని చెబుతోంది కానీ ఆ రోజు ఎందుకు బిల్లు చేయలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ జిల్లాలో పాదయాత్ర చేస్తే, ఆయన చేసిన రూ.43 వేలు కోట్లు అవినీతి మీద హైకోర్టు ఏమి చెప్పిందో ఆ విషయాలను ప్రజలకు గుర్తుచేసి అప్రమత్తం చేయడానికి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమైన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. కేసులు టిడిపికి కొత్తేమీ కాదనీ చట్టాన్ని గౌరవించి పోరాటం చేస్తామన్నారు.

ఈ సమావేశంలో విజయనగరం శాసన సభ్యురాలు మీసాల గీత, పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, పట్టణ పార్టీఅధ్యక్షులు డా.విఎస్ ప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ సైలాడ త్రినాధ్, వాజీ ఛానెల్ ఎండి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారీల సంక్షేమానికి కృషి

జాతీయ కమీషన్ సభ్యులు జగదీష్ హిరిమణి

విజయనగరం: సఫాయి కర్మచారీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సపాయి కార్మచారీల జాతీయ కమీషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సభ్యులు జగదీష్ హిరిమణి అన్నారు. శుక్రవారం జెడ్పీ అతిధి గృహంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారుసిందులో నాలుగుమున్సిపాలిటీలు, ఒక నగర పాలక పంచాయితీ అధికారులు పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ గృహాలు, రుణాలు ఇవ్వాలని తెలిపారు. మేన్యువల్ జీతం అందుతోందో లేదో చూడాలన్నారు. ప్రేవేటు ఏజన్సీల ద్వారా పనిచేస్తున్న వారికి జీతం, పి.ఎఫ్, ఇఎస్ఐ జమ తదితర అంశాలను పరిశీలించాలన్నారు. వారికోసం ఒక కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. వారికి మెటీరియల్ అందజేసి వారి వివరాలు, హాజరు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు వారికి అందుతున్న సదుపాయాలను ఆరా తీశారు. ఈ సమావేశంలో మహిళా కమీషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు, ఎస్సీకార్పరేషన్ ఇడి రాజు, విజయనగరం పార్వతీపురం బొబ్బిలి సాలూరు మున్సిపల్ కమీషనర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, శంకరరావు, మల్లయ్యనాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ కమీషనర్ జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ప్రజా ప్రయోజనాలకోసమే ఆనాడు ఉద్యమించా

అరెస్టు వారెంటు ఇచ్చామని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెదేపా అధికారంలో ఉన్నా.. లేకపోయినా ప్రజాహితం కోసం నిరంతరం పనిచేస్తుందని వెల్లడించారు. ఏ కార్యక్రమం చేపట్టినా భావితరాల కోసమేనని చంద్రబాబు వివరించారు.

చంద్రబాబుకు నాన్‌బెయిలబుల్ వారెంట్

బాబ్లీ ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో చంద్రబాబుతో పాటు 40మంది ఎమ్మెల్యేలను అరెస్టు చేసిన మహారాష్ట్ర పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసు నమోదుచేశారు. అప్పటి నుంచి ఈ కేసు ధర్మాబాద్ కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ కేసుకు సంబంధించి ఇటీవల మహారాష్ట్ర వాసి ధర్మాబాద్ కోర్టులో పిటిషన్ వేయడంతో బాబ్లీ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఆ కేసును తవ్వితీయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై చంద్రబాబు, తెదేపా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం సీఎం చంద్రబాబు తిరుమలలో ఉన్నారు.

దేశభక్తికి అచ్చమైన నిదర్శనం ముస్లింలే

2.5 లక్షల మంది దావూదీ బోరా వర్గీయులు ఉండగా.. ప్రత్యేకించి ఇండోర్, ఉజ్జయిని, బుర్హాన్‌పూర్ జిల్లాలో బోరా ప్రాబల్యం అధికంగా ఉంటుంది.

చిన్నశేషవాహనంపై శ్రీవారి విహారం

శ్రీమన్నారాయణుడు, సర్వశ్రేష్టుడు, సర్పజాతిలో అగ్రగణ్యుడైన ఆదిశేషువు మీద శయనిస్తుంటారు. ఏడు పడగలు కలిగిన ఆదిశేషుడు స్వామికి శయ్యగా ఉంటాడు. అందుకే అన్నమయ్య తిరుమల కొండలను పదివేల శేషుల పడగల మయముగా వర్ణించాడు. శ్రీ వైకుంఠ నాథునికి ఆదిశేషువు తల్పం, తలగడ, ఎండవానల నుంచి రక్షించే ఛత్రం. నిత్యం స్వామిసేవలో ఉండే ఆదిశేషునిపై అనంతశయనుడిని వీక్షించడం ఎంతో పుణ్యదాయకమని భక్తుల అచంచల విశ్వాసం. పెద్ద శేషవాహనాన్ని ఆదిశేషుడికి ప్రతీకగా భావిస్తే, చిన్న శేషవాహనాన్ని 'వాసుకి'కి ప్రతీకగా పరిగణిస్తుంటారు.

చంద్రబాబుకు నోటీసులు ముమ్మాటికీ తప్పే

చేశారు. ఏపీలో ముందస్తు ఎన్నికలు రావని రఘువీరా అభిప్రాయపడ్డారు. మరోవైపు బాబ్లీ కేసులో ఐదేళ్ల క్రితం ఛార్జిషీట్ వేశామని, చార్జిషీట్ వేశాక అంశం కోర్టు పరిధిలో ఉంటుందని నాందేడ్ ఎస్పీ ఖతార్ తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులను అడ్డుకున్నందుకు కేసు నమోదు చేశారని, మొత్తం 16 మందిపై చార్జిషీట్ వేశామని ఎస్పీ ఖతార్ వెల్లడించారు. వీరందరినీ 21న హాజరుపర్చాలని ధర్మాబాద్ కోర్టు ఆదేశించిందని, నాన్‌బెయిలబుల్ వారంట్ కోర్టు విచక్షణాధికారానికి చెందినదని ఖతార్ వ్యాఖ్యానించారు. ఇదిలా వుండగా చంద్రబాబుకు నోటీసుల జారీపై టిడిపి నేతలు మండిపడుతున్నారు. మోడీ పాలన చూస్తుంటే హిట్లర్ పాలన గుర్తుకు వస్తోందని టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ ఛైర్మన్ వర్ల రామయ్య ఆరోపించారు. ఏ తప్పు చేశారని చంద్రబాబుకు నోటీసులు జారీ చేశారని వర్ల రామయ్య ప్రశ్నించారు. ధైర్యం ఉంటే చంద్రబాబు అరెస్ట్ చేసి తీసుకువెళ్లాలన్నారు.

ఆరు నెలలుగా మోదీ వ్యవహార శైలి సరిగ్గా లేదని వర్ల రామయ్య తప్పుబట్టారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ కూడా ఈ విధంగా చేయలేదని వర్ల రామయ్య దుయ్యబట్టారు. చంద్రబాబుపై ఈగ వాలినా ప్రధాని మోడీదే బాధ్యత అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ఇదిలావుంటే చంద్రబాబుకు కోర్టు నోటీసులపై బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు విభిన్నంగా స్పందించారు. చంద్రబాబుకు నాన్‌బెయిలబుల్ వారెంటు జారీ కావడాన్ని కొందరు స్వార్ధపరులు రాజకీయం చేస్తున్నారని, అది సరికాదన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు వారెంటు వస్తే అది ఆపరేషన్ గరుడలో భాగంగానే వచ్చిందనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల కోసం పోరాటం చేసినందుకు చంద్రబాబుకు నాన్‌బెయిలబుల్ వారెంటు వచ్చినంత మాత్రాన ఆయన ప్రతిష్ఠకు ఏమీ భంగం వాటిల్లదని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. చట్టం తన పని తాను చేసుకుపోవడం సహజమేనని, కానీ కొందరు వీటిని పనిగట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని విష్ణుకుమార్ రాజు హితవు పలికారు.

డెంగ్యూ వ్యాధి లక్షణాలపై అవగాహన చేస్తూ

విద్యార్థులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ

అనంతగిరి : రాష్ట్రపభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక విద్యాశాఖ అద్వర్వంలో ప్రభుత్వ ఆశ్రమొన్నతపాఠశాలలు కళాశాలలు ప్రాథమిక వైద్యాకేంద్రంలో సంయుక్తంగా విద్యార్థినులుతో మండల కేంద్రమైన మర్దగుడా నుండి కొత్తవలస మీదుగా ప్రాథమిక వైద్యా కేంద్రం వరకు సుమారుగా వెయ్యిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే ర్యాలీ తోపాటు డేంగ్యూ

వ్యాధికి సంబంధించిన నినాదాలతో వ్యాధిపై అవగాహన చేస్తూ వాటి లక్షణాలను స్థానిక ప్రజలనువివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయలు, విధ్యా సహాకాధికారులు మానవహారంగా ఏర్పడిన అనంతరం ఈ సంధర్భంగా మండల విద్యాశాకాధి కారులు ఎంఇఓ ఎల్బీ వెంకటరావు అలాగే ఏటీడబ్ల్యూ సూర్యనారాయణ జూనియర్ కళాశాల ప్రిన్స్ పల్ నాయుడు లు ప్రజాలను విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ డేంగ్వి మలేరియా టైఫాడ్ వంటి వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని వ్యాధులు రాకుండా ఉండడానికి పరిసరాల శుభ్రత పాటించాలని అలాగే దోమతెరలను తప్పనిసరిగా వాడాలని మంచినీటి కుండీలలో కుండా,బిందెలలో తప్పనిసరిగా మూత పెట్టాలని చేతులు పరిశుభ్రముగా ఉంచుకోవాలని వారు విద్యార్థులకు అవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానిధి మల్లేశ్వరి కె భాస్కరవు ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎంపీపీ కుమారుడి అంత్యక్రియలకు హాజరైన మంత్రి దంపతులు

గొలుగొండ : బుధవారం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన గొలుగొండ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ కుమారుడు రాంప్రసాద్ అంత్యక్రియలకు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు హాజరయ్యారు. గురువారం ఉదయం అయ్యన్న దంపతులు రాంప్రసాద్ మృత దేహానికి నివాళ్లు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పల నాయుడు, జెడ్పీటీకీ చిటికెల తారకవేణుగోపాల్, పలు పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో

పారిశుధ్య మెరుగుకు కృషి

మాట్లాడుతున్న డిపిఒ వి.కృష్ణకుమారి

నాతవరం : పంచాయతీల్లో పారిశుధ్య మెరుగుకు కృషి చేస్తున్నామని నాతవరం ప్రత్యేకాధికారి అయిన డిపిఒ వి.కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం ఎంబి.పట్నం గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లోన అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్యం మెరుగుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఎంపిపి శింగంపల్లి సన్యాసి దేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదిగిరీశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాలకు ప్రోత్సాహం అందించాలి

కొయ్యూరు : ఎన్టీఆర్ గృహాలకు అందిస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని ఇందిరమ్మ గృహాలకు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వారా నూకరాజు కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన గృహాలు కొంత మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా కట్టుకోలేక పోయారన్నారు. అటువంటి వారికి అదనంగా ఎన్టీఆర్ గృహాలకు ఇస్తున్న మాదిరిగా నగదు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శాసనసభ ముట్టడిని జయప్రదం చేయండి

శ్రీకాకుళం : కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు కోరుతూ ఈ నెల 18న ఫ్యాప్టో, సీనపీనఎస్ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టతలచిన శాసనసభ ముట్టడిని జిల్లాలోని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్జీఓ హోంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనపీనఎస్ రద్దు కోసం గడిచిన కొన్నేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వాన్ని కదిలించడం కోసమే ఈ నెల 18న శాసనసభ ముట్టడి చేపడుతున్నామని వెల్లడించారు. ఫ్యాప్టో చైర్మన్, కార్యదర్శులు టెంక చలపతిరావు, రెడ్డి మోహనరావు మాట్లాడుతూ సీనపీనఎస్ రద్దు చేసేవరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం దిగిరాకపోతే గద్దె దిగకతప్పదని హెచ్చరించారు. సమావేశంలో సీనపీనఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గురుగుబెల్లి భాస్కరరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చౌదరి రవీంద్ర, పేడాడ దాలినాయుడు, బి.పూర్ణచంద్రరావు, జి.మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎ.షణ్ముఖరావు, ఎ.అమర్‌నాథ్, పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రగతిపథ నిర్దేశకుడు గురువు

మందస : గురువు సమాజ ప్రగతిపథ నిర్దేశకుడని, అతడిని గౌరవించిన ప్రాంతాల్లో విద్యాసుమాలు విరాజిల్లుతాయని జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షులు, మందస మండలంలోని కుంటికోట నారాయణ విద్యాసంస్థల కరస్పాండెంట్ గుంట శంకరరావు పేర్కొన్నారు. జిల్లాలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకొని దిగ్విజయంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సన్మాన కార్యక్రమం నారాయణ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు శంకరరావు మాట్లాడారు. గురువు ఉన్నతంగా ఆలోచించి ఉన్నతవిలువలతో జీవించాలన్నారు. ఆదర్శవంతమైన సమాజనిర్మాణం కోసం పనిచేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించిననాడు పరిపూర్ణమైన వ్యక్తులుగా విజ్ఞానం పొంది సమాజప్రగతికి దోహదపడతారన్నారు. పరోక్షంగా సమాజానికి సేవచేసే భాగ్యం గురువునకు దక్కుతుందన్నారు.

'సిల్లీఫెలోస్' లాట్స్ ఆఫ్ ఫన్...
Don't Miss ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ !!
ఇలాంటి కాంబినేషన్ చిత్రాలు అరుదుగా వస్తాయి.
ఎంతో కాలానికి ఇంతలా నవ్వుకొనే సినిమా వచ్చింది.
వైజాగ్ : శారద AC DTS
వైజాగ్ : కిన్నెర కాంప్లెక్స్ AC DTS
(రోజు 2 ఆటలు) ఫస్ట్ షో & సెకెండ్ షో)
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్
11.55am, 5.20pm, 7.55pm
వైజాగ్ : CMR ఐనాక్స్
10.40am, 05.05pm
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్
10.50am, 4.35pm
వైజాగ్ : ముక్తాస్ సినిమాస్
కంచరపాలెం : పరమేశ్వరి AC DTS
గోపాలపట్నం : సత్యం AC DTS
గాజువాక : మోహిని 35MM AC DTS
అచ్యుతాపురం : STBL స్క్రీన్-2 AC DTS
(2 షోస్ మ్యాట్నీ షో & సెకెండ్ షో)
విజయనగరం : సప్తగిరి AC DTS
శ్రీకాకుళం : సన్‌మ్యాక్స్ AC DTS
అనకాపల్లి : రామచంద్ర AC DTS
పాయకరావుపేట : గౌతమ్ AC DTS
నర్సీపట్నం : రాజా AC DTS
చోడవరం : సాయిలక్ష్మీ AC DTS
పార్వతీపురం : వెంకటేశ్వర కాంప్లెక్స్ AC DTS
బొబ్బిలి : వెంకటకృష్ణ AC DTS
పలాస : వెంకటేశ్వర AC DTS
రాజాం : అప్సర AC DTS
నరసన్నపేట : రాజేశ్వరి AC DTS
చీపురుపల్లి : అమోఘ్ AC DTS
యలమంచిలి : సీతా చిత్ర AC DTS
మాకవరపాలెం : శ్రీకన్య
సాలూరు : రామా
9
సిల్లీ ఫెలోస్
SILLY FELLOWS
రిలీజ్ : శ్రీ శ్రీసాయిలక్ష్మీ ఫిలిమ్స్, వైజాగ్.

ప్రజాసంకల్ప యాత్రకు ప్రచారాలు : చిన్నశ్రీను

విజయనగరం: వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అద్యక్షులు వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ పార్టీశ్రేణులను కోరారు. శుక్రవారం లక్కవరపు కోటలో జరిగిన శృంగవరపుకోట నియోజకవర్గం స్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాసంకల్పయాత్ర రాష్ట్రంలో 11 జిల్లాలు పూర్తిచేసుకొని 12వ జిల్లా విజయనగరం జిల్లాలో ప్రవేశించనుందని కొత్తవలస ప్రాంతానికి పాదయాత్ర చేరుకొనే సమయానికి 3వేలు కి॥మీ॥ పూర్తికానున్నందున అచ్చట పైలాన్ ఏర్పాటు చేద్దామని బొత్స సత్య నారాయణ తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రను ఘనంగా స్వాగతించడానికి నియోజక వర్గం సమన్వయకర్తతో పాటు నాయకులు భారీగా జనసమీకరణ చేయాలని ఆయన సూచించారు. 2019 ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకు రావలసిన భాద్యత ప్రతీ కార్యకర్తపై ఉందని సత్తిబాబు నిర్దేశించారు.వైసిపి జిల్లా రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజావ్యతిరేక పాలనతో అంతులేని అవినీతిలో కూరుకుపోయినందున ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న వైసిపి అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి దివంగత డా॥ వై.యస్.పాలన తీసుకువద్దామన్నారు. నియోజకవర్గం సమన్వయకర్త కడుబండి శ్రీనివాసరావు అద్వర్యంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంనకుఎమ్.వి.వి.సత్యనారాయణ, తైనాల విజయకుమార్, ఎస్.కోట నియోజకవర్గం నాయకులు ఇందుకూరు రఘురాజు తదితరులు సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY
'e' Procurement Sh.Tender Notice No.05/2018-19/GM(VIWSCO)/DB-II, Dt:14-09-2018
01.Number of Works : 1 Nos Cont. Of brick wall over paved by wash
02.Value of Works (ECV) : Rs.1.52 Lakhs
03.Down Loading Starting Date : 15-09-2018 @ 11.00 AM
04 Down Loading Ending Date : 24-09-2018 @ 3.00 PM
05 Last date of Bid submission : 24-09-2018 @ 4.00 PM
06 Date of Opening of Tender : 24-09-2018 @ 5.00 PM
Note:For any other details required in respect of above tender notice, please contact GM(VIWSCO) before applying for tender schedules and visit wsp @ www.apeprocurement.gov.in.
GM(VIWSCO)

ప్రసవంకోసం ప్రయాసం....విశాఖజిల్లా హుకుంపేట మండలం తీగలవలస పంచాయితీ ఆమూరు గ్రామంలో మర్రి. రాధికా అనే మహిళ ప్రసవం కోసం తీవ్ర ఇబ్బంది పడవలసి వచ్చింది. ఈ పరిస్థితి రావడంకారణం సరిఅయిన రోడ్డు మార్గంలేకపోవడం,రోడ్డు ఉన్నాసరే వంతెన లేకపోవడంవలన గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడవలసి వస్తుంది.వర్షకాలం అయితే మరింత ఇబ్బందిపడవలసి వస్తుంది.ఈ పరిస్థితి అధికారులు స్పందించాలాని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

అమ్మపేటలో గ్రామదర్శిని

గొలుగొండ : మండలంలో అమ్మపేట గ్రామంలో శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మండల ప్రత్యేక అధికారి గోపిమోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి గ్రామదర్శిని సరైన వేదిక అన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాల తీవ్రత అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ కాచివడపోసిన తాగునీరు ఉపయోగించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, ఎంపిడిఒ సువర్ణ రాజు, అన్ని మండల శాఖలా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్ఒసిలు అందజేసిన మంత్రి అయ్యన్న

నర్సీపట్నం : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఒసిలను బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇద్దరు బాధితులకు అందజేశారు. నర్సీపట్నంలోని వెలమవీధికి చెందిన పెదిరెడ్ల సత్యనారాయణ భార్య లక్ష్మికి సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో కాలు శస్త్ర చికిత్స కోసం రూ.2లక్షలు మంజూరు అయింది. గొలుగొండ మండలం కొమిర గ్రామానికి చెందిన నరవ సాంబమూర్తికి గుండె చికిత్స నిమిత్తం సెవెన్‌హిల్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించేందుకు రూ.1.08 లక్షలు మంజూరు చేశారు.

వీరిద్దరికి మంత్రి నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎల్ఒసిలను అందజేశారు.

72 వ వార్డు సింహపురి కాలనీలో టిడ్‌కో అవగాహన సదస్సులో పాల్గొన్న బండారు సత్యన్నారాయణ

సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహపురి కాలనీ లో టి డ్ కో హౌసింగ్ ద్వారా 180 మంది లబ్దిదారులకు శాంక్షన్ కాగా వారికి ఈ హౌసింగ్ స్కీం పై అవగాహనా కార్యక్రమం చేపట్టారు ఈ అవగహన కార్యక్రమానికి పెందుర్తి టిడిపి ఎ మ్మెల్యే బండారు సత్యన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు దీనిపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా బండారు అప్పలనాయుడు మరియు టిడిపి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ ,72 వ వార్డు అధ్యక్షుడు పిసినివరహా నరసింహం ,సతివాడ శంకరరావు లంక సత్తిబాబు కాలనీ వాసులు వేపగుంట పెందుర్తి నాయకులు పాల్గొన్నా రు .

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు ఆలివర్ రాయి సూచన మేరకు జనసేన మహిళ నాయుకురాలు ప్రియాంక మరియు జనసేన నాయుకులు వినోద్, హరి కృష్ణ, అనిల్, శివ ఆధ్వర్యంలో తగరపువలస డివిజన్ 9వ వార్డు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అనేక మంది జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకొనుటకు ఆసక్తిగా ముందుకు వచ్చారు. ప్రియాంక మాట్లాడుతూ అనేక మందికి ఓటు హక్కు ఉన్నా ఓటు నమోదు చేసుకొనుటలో అవగాహన లేదని, ఈ ప్రాంతంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేయుటకు కృషి చేస్తామని ఆమె అన్నారు. భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ బలోపేతానికి నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలన్నింటిలో ఆలివర్ రాయి గారితో పాటు మేమందరము ముందుండి ఆయనతో నడుస్తామని చెప్పారు.

పారదర్శకంగా నియామక ప్రక్రియ

వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలో ఈ నెల 17 నుంచి నిర్వహించన్ను బోధన ఖాళీల భర్తీ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తా మని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు స్పష్టంచేశారు. నియామక ప్రక్రిమను వీడియో చిత్రీకరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిభకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా నియామకాలు జరుపుతామన్నారు. ఎవరి సిఫార్సులు పరిగణించబడవని స్పష్టం చేశారు.

నియామక ప్రక్రియపై అభ్యర్థులు ఎటువంటి సందేహాలు పడవద్దన్నారు. కేవలం ప్రతిభను నమ్ముకోవాలని, ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ఎవ్వరికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని స్పష్టంచేశారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

సింహాచలంలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

35 ఏళ్లుగా సేవలందిస్తున్న గణేశ్ యువజన సేవాసంఘం

విశాఖపట్నం : సింహాచలంలో వినాయకచవితి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గోశాల వద్ద ఆయిల్ మిల్ ప్రాంతంలో శ్రీ గణేశ్ యువజన సేవాసంఘం సారథ్యంలో వినాయకుని ప్రతిష్టింపజేసి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాల్లో గణేశ్ యువజన సేవా సంఘం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తొలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా క్రమం తప్పకుండా ఆయిల్ మిల్ ప్రాంతంలో వినాయకచవితి ఉత్సవాలు జరిపిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా పలు పూజలుతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 9 రోజులు ఈ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి 10వ రోజు ఆదివారం నిమజ్జత్సోవ కార్యక్రమం జరుగుతామన్నారు. అదేరోజు అన్నదానం కూడా ఏర్పాటుచేశామన్నారు.

ఈ ఉత్సవాలలో గరిక, కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులంతా ఆయాది పూజాది కార్యక్రమాల్లో జయప్రదంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు కె.వి. నరశింహం, అక్కిరెడ్డి శ్రీనివాస్, గంట్ల సతీష్, సునీల్, చిన్నారావు, సురేష్, మధుతో యువకులంతా పాల్గొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రతినిధి శ్రీను విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.

17న నర్సింగ్ అసోసియేషన్ సమావేశం

విశాఖపట్నం : ఏ.పి నర్సింగ్ అసోసియేషన్ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 17వ తేదీన కె.జి.హెచ్ లోని రేడియాలజీ గ్యాలరీలో నిర్వహించనున్నట్లు అడహాక్ కమిటీ సభ్యురాలు జి.శాంతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. కె.జి.హెచ్ లో నిర్వహించే ఈ సమావేశానికి కె.జి.హెచ్‌లో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బందితో పాటు నగరంలో ఉన్న అన్ని ఆసుపత్రులు, అనకాపల్లి, నర్సీపట్నం ఆసుపత్రిలోని సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. నర్సింగ్ యూనియన్ కాల పరిమితి ముగియునుండటంతో ఏ.పి ఎన్.జి. ఓ నాయకులు నియమించిన అడహాక్ కమిటీ కే పూర్తి అధికారాలుంటాయని ఆమె తెలిపారు. అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతాయని విషయాన్ని సభ్యులంతా గమనించగలరన్నారు.

కొత్తగా రాష్ట్ర కన్వీనర్‌లమంటూ పత్రికలలో వస్తున్న వార్తలను సభ్యులు నమ్మవద్దని శాంతమ్మ తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలి

రోలుగుంట : అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటూ అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో రోలుగుంట ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. శుక్రవారం అంగన్వాడీలంతా ఆందోళన అనంతరం ఎంపిడిఒ శచీదేవికి మెరపెట్టుకున్నారు. కొన్ని కేంద్రాలకు నేటికి విద్యుత్ సౌకర్యం కల్పించ లేదని తెలిపారు.

ఒక్కో కేంద్రానికి 2000 నుంచి 3000 వరకూ బిల్లు చెల్లించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ నర్సీపట్నం ప్రాజెక్టులో ఇప్పటికే ఎల్.కొత్తూరు, మొండికండి తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారన్నారు. పంచాయతీల నుండి లేదా ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల అంగన్వాడీలు అవమానాలకు గురవుతున్నారన్నారు. పిల్లలు ఉక్కపోతకు గురవుతున్నారని తెలిపారు. మరుగుదొడ్లు కల్పనకు అత్యవసర చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఎంపిడిఒ హామీ ఇచ్చారు.

బయోటాయిలెట్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అసంపూర్తి అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.కృష్ణవేణి, ఉపాధ్యక్షులు ఎన్.మణి, కార్యవర్గ సభ్యులు ఎం.రాజేశ్వరి, సత్యవతి, మంగ, జగద, యర్రయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు యువజనోత్సవాలు

నర్సీపట్నం : నేడు సిటీ క్లబ్లో నర్సీపట్నం డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని యువజన సర్వీసుల శాఖ పర్యవేక్షకులు మూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద, శాస్త్రీయ నృత్యం, వక్తత్వము, ఆధునిక గీతం, ఆధునిక నృత్యం, మోనో యాక్షన్, మేజిక్, పెయింటింగ్, ఫాన్సీ డ్రెస్, మిమిక్రీ, వాద్య పరికరాలు మొదలైన వాటిలో ఈ పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ నర్సిపట్నం ప్రాంతంలో ప్రతిభావంతులకు కొదవలేదని, కళారంగంలో ఆ శక్తి ప్రతిభ కలవారు ఎందరో ఉన్నారని తెలిపారు. అటువంటి వారందరికీ ఈ పోటీలతో స్పూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India BOI
ఆంధ్రప్రదేశ్ జోనల్ ఆఫీస్
28-2-18, [illegible] కాంప్లెక్స్, మొదటి అంతస్తు,
సూర్యాబాగ్, విశాఖపట్నం-530020.

ఆఫీస్ సిబ్బంది / క్లీనింగ్ సిబ్బంది నియామకం కోసం దరఖాస్తులు కోరడమైనది.
మా బ్రాంచ్‌లో, పైన పేర్కొన్న సిబ్బంది నియామకం నిమిత్తం ఈ నెల అనగా 15 సెప్టెంబరు 2018 నుండి దరఖాస్తులు కోరడమైనది.
నమూనా దరఖాస్తు మరియు ఇతర వివరముల కోసం దగ్గరలో ఉన్న మా బ్యాంక్ శాఖలను సంప్రదించవలెను. పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు ఈ నెల అనగా 24 సెప్టెంబరు 2018 లోగా మా కార్యాలయమునకు చేరు విధంగా పంపవలెను.
సం/- జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాలువలు, చెరువులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

- నాలుగవ జోన్ 43వ వార్డు పైడిమాంబ కాలనీలో పర్యటన- ఇద్దరు జ్వరపీడితులను పరామర్శించిన కమిషనర్
- వృద్దురాలిన సత్వరం ఆసుపత్రికి తరలించండి -మురుగు వలననే బ్యాక్టీరియా, అనారోగ్యాలు
- ఇంటి లోపల నీరు నిల్వ లేకుండా చూడండి, దోమలు తరిమికోట్టండి - డెంగ్యూ నిర్ధారణ కె.జి.హెచ్ లోనే
- జ్వరం వస్తే వెంటనే తనిఖీ, ట్రీట్‌మెంట్ వలన సత్ఫలితం
- పైడిమాంబ కాలనీ కాలువలు, చెరువు మురికి కూపం - పరిశుభ్రం చేయండి

ప్రజలు మరింత అవగాహన పెంపొందించుకోవాలి
28, 30వ వార్డు కుమ్మరవీథి, రాయల్ గార్డెన్స్ మూడవ జోన్‌లో పర్యటన
జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: నగరంలోని కాలువలు, చెరువులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టి జ్వరాలు విజృంభించకుండా తగ్గేలా చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా నాలుగవజోన్ 43వ వార్డు పైడిమాంబకాలనీ, 28,30వ వార్డులలో పర్యటించి జ్వర బాధితులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పైడిమాంబకాలనీలో జ్వరం సోకి కె.జి.హెచ్ లో చికిత్స పొందుతున్న బాలుని నానమ్మను, ఇంకొక వృద్ధుడు జ్వరంతో బాధపడి ఆసుపత్రికి వెళ్ళ లేని స్థితిలో ఉన్నందున సహకరించాలని విజ్ఞప్తి చేయగా వెంటనే ఆసుపత్రిలో చేర్చాలని ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్‌ను ఆదేశించారు. పరిసరాలన్నీ చెత్త, చెదారం, గుడ్డలు, చెక్కలుతో నిండిఅపారిశుధ్యానికి ఆలవాలమై ఉండగా కమిషనర్ స్పందించి యుద్ద ప్రాతిపదికన శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని జ్వరాలు తగ్గుముఖం పట్టడానికి సహకరించాలని పేర్కొన్నారు. మురుగువలననే బాక్టీరియా, అనారోగ్యాలుకు కారణమవుతున్నందున పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని అభిలషించారు.

డెంగ్యూ వ్యాధికి ఇంటి లోపల నిల్వ ఉన్న నీరే కారణమవుతున్నందున వారానికి ఒకసారి నీటిని పారబోసి మరల తాజా నీటిని నింపుకోవాలని సూచించారు. జ్వరం సోకిన వెంటనే వ్యాధి నిర్దారణ, చికిత్స చేయడం ద్వారా తగ్గుముఖం పడుతుందని అభిప్రాయపడ్డారు.

అనంతరం 28వ వార్డు కుమ్మరి వీధి, కెప్టెన్ రామారావు వీధి, ఫేకర్ కాలనీ, రాయల్ గార్డెన్స్ ను సందర్శించారు. రాయల్ గార్డెన్స్ లో డెంగూ సోకిన వ్యాధి గ్రస్తుని తల్లిని పరామర్శించారు.

తోలుత కుమ్మరివీధి, దేవాంగుల వీధి కూడలిలో కాలువలు బ్లాక్ అయినందున మేన్ హెూల్స్ తెరచి పరిశుభ్రం చేయించారు. ప్రజలు కాలువలలో చెత్తా చెదారం, గాజుపెంకులు, బ్రాందీ సీసాలు, గుడ్డలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయడం వలన డ్రెయిన్స్ బ్లాక్ అయి రోడ్లపైకి ప్రవహించడం, దోమల వ్యాప్తికి దోహదపడటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజలు అవగాహన పెంపొందించుకొని పరిశుభ్రతకు దోహదపడాలని కోరారు. పాడైన భవనాలను తోలగించాలని పేర్కొన్నారు. జివియంసి అధికారులు, సిబ్బంది, మలేరియా అధికారులు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సర్వియిలెన్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో స్వచ్ఛ విశాఖ సాధించామని, జ్వరరహితనగరం లక్ష్యంగా ప్రజలు పాల్గోనాలని కోరారు. పోస్టర్ రహితనగరంగా విశాఖ : వినాయకచవితి ఉత్సవాలపై జి.కె ఫైనాన్స్ సంస్థ గోడలపై పోస్టర్లు కరపత్రాలు అతికించినందున రూ.500 జరిమాన విధించాలని కమిషనర్ ఆదేశించారు. ఎవరు కూడా గోడలను ఖరాబు చేయరాదని పేర్కొన్నారు.

పర్యటనలో అదనపు కమిషర్ (ఫైనాన్స్) యస్.యస్ వర్మ, నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, మూడవజోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీ మోహన్, పిడి యుసిడి డి.శ్రీనివాసన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు కాశీ, రాజు, డి.ఇ ఎన్.దిలీప్ తదితరులు పాల్గోన్నారు.

విజయభాను సంపాదకీయం

వెలుగుచూడని లైంగికదాడులు

సాధారణంగా మహిళలు తమపై లైంగికదాడి జరిగిందని ధైర్యంగా ఆరోపణలు చేయడానికి జంకుతారు. లైంగికదాడికి గురైన వారిని బాధితురాలిగా చూసి సాంత్వన కలిగించడానికి బదులు, అవమానకరంగా చూస్తారనే భయం వల్ల చాలా లైంగిక నేరాలు వెలుగులోకి రావు. లైంగికదాడి గురైన మహిళ శీలంపై అనుమానం కలిగే ఆరోపణలు చేయడం ద్వారా అవతలిపక్షం తమ వాదనను నెగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేరళ నన్ విషయంలోనూ ఇటువంటి ధోరణే కనిపిస్తున్నది. కేరళలోని ఒక నన్ తనపై బిషప్ (క్రైస్తవ మతాధికారి) లైంగికదాడికి పాల్పడ్డారంటూ చేసిన ఆరోపణపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి విమర్శలకు తావిస్తున్నది. లైంగిక దాడికి పాల్పడిన జలంధర్ బిషప్ ఫ్రాంకో ములక్కల్‌పై చర్య తీసుకోవాలంటూ 43 ఏండ్ల వయసుగల ఈ బాధితురాలికి మద్దతుగా మరికొందరు నన్‌లు కూడా హైకోర్టు బయట నిరసన ప్రదర్శన సాగిస్తున్నారు. 2014లో బిషప్ తనను అధికారిక విషయాలు చర్చించడానికంటూ పిలిపించి లైంగికదాడికి పాల్పడ్డారనీ, ఆ తర్వాత రెండేండ్లపాటు తనపై పదమూడు సార్లు లైంగిక దాడి జరిగిందని బాధితురాలు ఆరోపించారు. కానీ ఈ ఆరోపణలను బిషప్ తిరస్కరించారు. ఆమెకు ఒక వివాహితుడితో లైంగిక సంబంధం ఉందనీ, అతడి భార్య ఫిర్యాదు మేరకు ఈమెను విచారించానని ఆయన అంటున్నారు. తాను ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టినందుకే కక్షతో తనపై ఈ లైంగికదాడి ఆరోపణలు చేస్తున్నదని ఆయన అంటున్నారు. బిషప్, నన్ ఇరువురూ గౌరవప్రదమైన వ్యక్తులు. వారిపట్ల సమాజంలో ఆరాధనాభావం ఉంటుంది. ఈ వివాదంలో దోషులెవరనేది దర్యాప్తు పూర్తయి, న్యాయస్థానం తీర్పు ఇస్తే కానీ తెలువదు. కానీ తనపై లైంగికదాడి జరిగిందని ఒక స్త్రీ ఆరోపించినప్పుడల్లా ఆమె పట్ల సమాజం, చట్టబద్ధ సంస్థలు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. కేరళ నన్ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం, ఇతర పెద్దలు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. లైంగికదాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిషప్‌ను ఆ పదవి నుంచి తప్పించి, దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని బాధితురాలు, ఆమెకు మద్దతు ఇస్తున్న నన్‌లు కోరుతున్నారు. కానీ ఇప్పటివరకు మత సంస్థ ఆయనపై చర్య తీసుకోలేదు. పైగా బిషప్‌కు వ్యతిరేకంగా బయ టిశక్తులు కుట్ర పన్నుతున్నాయనే ఆరోపణ మత సంస్థ వర్గాల నుంచి వెలువడింది. సీనియర్ మతాధికారులకు ఈ ఉదంతంలో తమదైన అభిప్రాయం ఉండవచ్చు. దానిని విమర్శించే వారూ ఉండవచ్చు. ఆయనపై చర్య తీసుకోవడమనేది మత సంస్థకు సంబంధించిన అంశం. కానీ నేరం జరిగింది మన దేశంలో. ఇక్కడ చట్టబద్ధపాలన సాగుతున్నది. ప్రభుత్వం, న్యాయవిచారణ వ్యవస్థ ఉన్నాయి. ఈ వ్యవస్థలు నిష్పక్షపాతంగా పనిచేయాలె. కానీ నన్ తనపై లైంగికదాడి జరిగిందని పోలీసులకు జూన్ 27వ తేదీన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన రెండున్నర నెలలు గడిచినా ఇప్పటి వరకు పోలీసులు బిషప్‌ను అరెస్టు చేయలేదు. బిషప్‌ను ఒక్కసారి మాట వరుసకు విచారించి, బాధితురాలిని మాత్రం పదిసార్లు ప్రశ్నించడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమనే ఆరోపణలు వినబడుతున్నాయి. బాధితురాలిని అదేపనిగా ఇంటరాగేట్ చేయడం ద్వారా ఆమె వివరణల్లో తేడాలుంటే, దొరుకబట్టి కేసును బలహీనపరిచే ఉద్దేశం ఉందని అంటున్నారు. ఈ కేసు విషయంలో తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని హైకోర్టు ఆదేశించవలసి వచ్చింది. తదుపరి విచారణ ఈ నెల పదమూడవ తేదీన ఉన్న నేపథ్యంలో, ఒకరోజు ముందే పోలీసుల్లో కదలిక కనబడ్డది. బుధవారం నాడు ఆరు గంటల పాటు ఉన్నత స్థాయిలో తర్జనభర్జనలు జరిపి బిషప్‌ను ఈ నెల పందొమ్మిదవ తేదీన దర్యాప్తు బృందం ముందు హాజరుకావాలని ఆదేశించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతింటామనే భయంతో మతాధికారిపై చర్య తీసుకోవడానికి సిద్ధంగా లేదనే విమర్శలున్నాయి. కానీ ఈ ఉదంతాన్ని కూడా లైంగికదాడి ఆరోపణగా చూడాలే తప్ప, మతకోణంలో కాదు. బాబాలు, స్వామీజీలు, బిషప్‌లు-ఆరోపణలు ఎవరిపై వచ్చినా చట్టప్రకారం చర్య తీసుకోవలసిందే. బిషప్ ప్రాబల్యం, ధనబలం వల్ల రాజకీయ వర్గాలు, పోలీసు యంత్రాంగం ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరించలేక పోతున్నాయని నన్‌లు ఆరోపిస్తున్నారు.

సాధారణంగా మహిళలు తమపై లైంగికదాడి జరిగిందని ధైర్యంగా ఆరోపణలు చేయడానికి జంకుతారు. లైంగికదాడికి గురైన వారిని బాధితురాలిగా చూసి సాంత్వన కలిగించడానికి బదులు, అవమానకరంగా చూస్తారనే భయం వల్ల చాలా లైంగిక నేరాలు వెలుగులోకి రావు. లైంగికదాడి గురైన మహిళ శీలంపై అనుమానం కలిగే ఆరోపణలు చేయడం ద్వారా అవతలిపక్షం తమ వాదనను నెగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుంది.

దరఖాస్తులకు ఆహ్వానం

గాజువాక : స్టీల్ సిటీ ప్రభుత్వ ఐటీఐలో మూడో దఫా ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నారు. రెండు దఫాల ప్రవేశాల్లో మిగిలి ఉన్న ట్రేడుల్లో సీట్ల భర్తీకి ఈ నెల 18 సాయింత్రం ఐదు గంటల వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారని ప్రిన్సిపాల్ కేఎస్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహకులు తమ కార్యాలయంలో రూ.10 చెల్లించి దరఖాస్తులు పొందవచ్చున్నారు. వీరికి కౌన్సిలింగ్ ఈ నెల 20న ఉదయం పది గంటలకు నేరుగా ఒరిజనల్ సర్టిఫికేట్లుతో స్టీల్‌సిటీ ప్రభుత్వ ఐటీఐకి హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ విషయమై అభ్యర్థులకు ఎటువంటి కాల్ లెటర్లు పంపబడవని పేర్కొన్నారు. నేరుగా పైన తెలిపిన కౌన్సిలింగ్ తేదీకి హాజరు కావాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

జెఎన్‌ఎమ్‌అర్ కోలనీ సందర్శన

పరవాడః మండలం జెఎన్ ఎమ్ అర్ కోలనీని సందర్శించిన పెందుర్తి నియోజకవర్గ ఇనచార్జి బండారు అప్పలనాయుడు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎంపిటిసి సభ్యులు గొర్లి శ్రీనువాసురావు.. పరవాడ మండలం జెఎన్‌ఎమ్‌అర్ కోలనీని సందర్శించిన పెందుర్తి టిడిపి ఇనచార్జి బండారు అప్పల నాయుడు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎంపిటిసి సభ్యులు గొర్లి శ్రీనువాసురావు తదితర్లు పాల్గోన్నారు..

యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ

సంయుక్త కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు

శ్రీకాకుళం : జిల్లాలో యువ ఓటర్ల సంఖ్య చాలా తక్కువగా ఉందని, జనాభా ప్రాతిపదికన చూస్తే 3.96 శాతం ఉండాల్సి ఉండగా కేవలం 0.05 శాతం మాత్రమే ఉన్నారని సంయుక్త కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు అన్నారు. 18 ఏళ్లు నిండి ఓటరుగా నమోదు కానివారు జిల్లాలో 1.08 లక్షల మందికి పైగా ఉన్నారని, వారందరినీ నవంబరు నాటికి ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో యువ ఓటర్లు 1313 మంది మాత్రమే నమోదయ్యారని పేర్కొన్నారు. మాన్యువల్‌గా నమోదు చేసుకునేందుకు అక్టోబరు 31 గడువు కాగా, ఆన్‌లైన్లో నమోదుకు నవంబరు నెలాఖరు వరకు సమయం ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఓటరు నమోదు, చైతన్య కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనాభా నిష్పత్తి ప్రాప్తికి, ఓటరు నమోదుకు చాలా వ్యత్యాసం ఉందని.. ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా చేరేలా గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా వివిధ రూపాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో ఓటరు అక్షరాస్యత క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లోని విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థి దశ నుంచే ఓటు నమోదు, ఎన్నికలపై అవగాహన ఉంటే భవిష్యత్తులో ఓటు నమోదుకు స్వయంగా చొరవ తీసుకుంటారన్నారు. గ్రామాల్లో చునావ్ (ఎన్నికల) పాఠశాలలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతకు ఓటు హక్కు, ఓటు విలువ, వినియోగంపై ప్రేరణ కల్పించాలని తెలిపారు. సమావేశంలో జేసీ-2 పి.రజనీకాంతరావు, డీఆర్వో కె..నరేంద్రప్రసాద్, డీఆర్‌డీఓ పీడీ జి.సి.కిశోర్‌కుమార్, ఆర్డీఓలు ఎం.వి.రమణ, ఎం.వెంకటేశ్వరరావు, డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ గుంట తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి కిడ్నీవ్యాధిపై అవగాహన పెంచుదాం

వజ్రపుకొత్తూరు : విద్యార్థి దశ నుంచి కిడ్నీ వ్యాధిపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్వశిక్షా అభియాన్ జిల్లా సామాజిక అవగాహన అధికారి (సీఎంవో) ఎం.శ్రీనివాసరావు చెప్పారు. జిల్లా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రంలో సీఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ ప్రభావిత 7 మండలాల్లోని అన్ని పాఠశాలలో కిడ్నీ వ్యాధి (సీకేడీ-యూ)పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కలెక్టరు ఆదేశాలతో విద్యార్థి స్థాయిలో వ్యాధి నిర్ధరణ ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు.

అక్కడినుంచే వ్యాధి స్థాయిని గుర్తించి నివారణకు మందులు వినియోగం, జాగ్రత్తలు పాటించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కిడ్నీ వ్యాధిని పారద్రోలడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛ పక్వాడాలో భాగంగా.. విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతతో పాటు శుద్ధజలం, పాఠశాల, మరుగుదొడ్లు, చేతుల వంటివి శుభ్రతపై పర్యవేక్షణ చేయాలన్నారు.

ప్రతి నెల ఒక పర్యాయం ఎస్‌ఎంసీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బడి రుణం తీర్చుకుందాంపై 10 మంది సభ్యులతో కమిటీ వేయాలన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాకు ఇప్పటికే సుమారు రూ.9.5 కోట్ల వస్తు, ధన, ఇతర రూపాల్లో చేరినట్లు నివేదిక అందినట్లు చెప్పారు. పాఠశాలకు సంబంధించి అన్నీ నివేదికలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.

కవి సమయం

మోక్షమునకు సోపానం

సకల బంధ విముక్తియే మోక్షమునకు సోపానం
మనసును స్వాధీనమొనర్చుకొని
జ్ఞానాన్ని సారథిగా ఒనరించుకొని
సాగించిన జీవన సాఫల్య యాత్ర
దారిచూపును ముక్తికి
ఉన్నదంతయూ ఒక్కటే
తానే నేను, నేనే తానన్న
అద్వైత భావన ముక్తి రహస్యం
సర్వదా వివేకంతో మెలుగుతూ
మనసును ఆకర్షించే వస్తువు సముదాయం
సకల చరాచర జగత్తంతయూ అనిత్యమే
శాశ్వతమైనది సర్వేశ్వరుని నామం ధ్యానం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

పంచాంగం

మాసం : భాద్రపద తిథి : షష్ఠి సా.5.36; అనూరాధ పూర్తి; ఉ.వ.9.33ల 11.12.

శనివారం
15-09 -2018

మేషం : బంధువులను కలుసుకుంటారు. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.తరచూ దైవ కార్యాల్లో పాల్గొంటారు. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు.

వృషభం : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

మిథునం :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

కర్కాటకం :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

సింహం : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

కన్య : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

తుల : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

వృశ్చికం : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

ధనుస్సు : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

మకరం : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

కుంభం :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది.

మీనం : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.



లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూల తోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

40 వార్డు బీజేపీ అధ్యక్షురాలిగా కోటంశెట్టి భారతి

కంచరపాలెం : జీవీఎంసీ 40 వార్డు భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా కోటం శెట్టి భారతి నియమితు లయ్యారు .ఈ మేరకు నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆదేశాల మేరకు ఉత్తర్వులు ఇటీవల ఆమెకు అందజేశారు. ఇంతకు ముందు ఈ వార్డులో పని చేసిన కాళ్ళ ఆదిబాబు పార్టీ పదవికి రాజీనామా చేయడంతో .నూతనముగా ఎంపికయిన భారతి మాట్లాడుతూ పార్టీ అభిరుద్దికి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టి న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపెతానికి కృషి చేస్తానని అన్నారు.

కుండపోతగా వర్షం...

లోతట్టు జలమయం

విజయనగరం: జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు భారీగా వర్షం కురిసింది. లోతట్లు ప్రాంతాలన్ని జటమయం అయ్యాయి. ఒక్కసారిగా గాలితో కూడిన వర్షం వల్ల అనేక హోర్డింగులు నేలరాలాయి. లోతట్టు ప్రాంతాలన్ని జల మయం అయ్యాయి. ఉరుములు, మెరుపులతో గంటసేపు భీభత్సాన్ని సృష్టించడంతో పాదచారులు, వాహన దారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కరెంటుపోవడంతో చీకటిలో గడిపారు.

వాడవాడలా చవితి ఉత్సవాలు

అరకులోయ: అరకు మమడలంలో గల మారుమూల గ్రామాలతో పాటు అరకులోయ టౌన్‌షిప్ పరిధిలోని వాడవాడలా చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విఘ్నేశ్వరునికి భక్తులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని పలు పురవీధుల్లో విద్యుత్ అలకంరణతో అంగరంగ వైభవంగా నిర్వహించామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వినాయకచవితి పండగ సందర్భంగా ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు చోటు చేసుకోకుండా స్థానిక సిఐ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రను ఏర్పాటు చేశారు.

చంద్రన్న భీమా పంపిణీ

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 26వ వార్డు వలందపేట లో ఇటీవల మరణించిన బోయి నర్సిబాబు (43) కి చంద్రన్న బీమా తక్షణ సహాయం ఐదు వేల రూపాయలు ఇతని భార్య మరియు నామిని అయినటువంటి బోయి లక్ష్మి కి భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా నూకరాజు, బీమామిత్ర పోతిన వెంకట లక్ష్మి అందజేశారు.

ఈ సందర్భంగా గంటా నూక రాజు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా చంద్రన్న భీమా, సాధికార సర్వే చేయించు కోలేని వారు వుంటే వెంటనే చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ద్.పి పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, కోనాడ నారాయణరావు, ఊళ్ళ దుర్గారావు, కె. అప్పన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే తగరపువలస డివిజన్ తొమ్మిదవ వార్డ్ లో మరణించిన టి. .ఈశ్వరరావు కి చంద్రన్న బీమా తక్షణ సహాయం ఐదు వేల రూపాయలు ఇతని భార్య మరియు నామిని అయినటువంటి టి. నాగమణికి తగరపువలస డివిజన్ అధ్యక్షులు కొప్పల.రమేష్, బీమామిత్ర పోతిన వెంకట లక్ష్మి అందజేశారు. ఇందులో రవ్వ.వెంకటరావు, తమ్మిన.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండకర్ల ఆవకు హారతి

అచ్యుతాపురం : కొండకర్ల ఆవకు జలసిరికి హారతి కార్యక్రమంలో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ రూరల్ అధ్యక్షులు పంచ కర్ల రమేష్‌బాబు శుక్రవారం హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్ జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనువాస రావు, ఎంపీడీవో బలరాముడు, టీడీపీ నాయకులు జనపరెడ్డి నరసింగరావు, కూనిశెట్టి రమణ, లాలం నాగేశ్వర రావు, గూడెల కనకారావు, గుడివాడ జయ కుమార్, మామిడి శివ అప్పారావు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై చైతన్యం కల్పించండి

బి.ఎల్.ఒల సమావేశంలో ఈ.అర్.ఒ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ ఎం.రాజేశ్వరి

కంచరపాలెం : ఓటు హక్కుపై ప్రజలకు కొత్త ఓటు హక్కుపై యువతకు పూర్తి స్థాయి లో అవగహన కల్పించి వారిని చైతన్య పరచాలని ఈ .అర్ .ఒ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ ఎం .రాజేశ్వరి పెర్కొన్నారు .ఈమేరకు జ్ఞానపురం మర్యాదాస్ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం బి.ఎల్.ఒ లతో సమవేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమే మాట్లడుతూ రాబోవు ఎన్ని కల్లో సమర్ధవంతమైన నాయకున్ని ఎన్ను కోవాలంటే ఓటు హక్కు తోనే అది సాధ్యమని అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకోలేని వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిదంగా ఓటు హక్కు నమోదు లో చిరునమా, పేర్లలో మార్పు చేర్పు లకు సంబం దించి దరఖాస్తు పత్రాలు బి.ఎల్ .ఒ ల వద్ద లభ్యంగా ఉంటాయని అలాగే బి.ఎల్ .ఒ లు సైతం ఇంటింటికి తిరిగి ఓటు హక్కు నమోదు పై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి , జోన్ -6 కమిషనర్ చుక్కల సత్యనారయణ డీప్యూటీ తాసీల్దార్ రామలక్ష్మీ పెద్ద సంఖ్యలో బి.ఎల్.ఒ లు పాల్గొన్నారు.

రఘు విద్యాసంస్థలో

మెగా రక్తదాన శిబిరం

OOD DONATION CAMP

భీమునిపట్నం : భీమిలి మండలం రఘు విద్యా సంస్థ లో శుక్రవారం మెగా రక్త దాన శిభిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిభిరం లో రెడ్ క్రాస్ సొసైటీ, లైన్స్ క్లబ్ విశాఖపట్నం, ఎం.వీ.ఎన్ బ్లడ్ బ్యాంకు విజయనగరం నుంచి డాక్టర్ అజంతా, డాక్టర్ లక్ష్మి,డాక్టర్ కామేశ్వర రావు ల పర్యవేక్షణలో జరిగింది.

ఈ శిబిరం లో రఘు విద్యాసంస్థ విద్యార్దులు సుమారు 482 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమం లో రఘు విద్యా సంస్థల చైర్మన్ రఘు కలిదిండి, కరస్పాండెంట్ రమాదేవి, డైరెక్టర్ రాహుల్ వర్మ, ప్రిన్సిపల్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అదికారులు, లయన్ ఎం. ఉషారాజు, ధనుం జయరావు విబాగాదిపతులు విద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దశల వారీగా వార్డుల అభివృద్ధి

నర్సీపట్నం : దశల వారీగా వార్డుల అభివృద్ధి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం 11వ వార్డులో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వార్డులో పర్యటించి అవసరా లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని అవసరాలను తీరుస్తామన్నారు. మున్సి పాలిటీలో అధిక శాతం సిసి రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ తనయుడు వరుణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికై

మహాగర్జనకు తరలిరావాలి

అచ్యుతాపురం: నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికై నేడు విజయవాడలో జరిగే మహాగర్జనకు తరలిరావాలని సీపీయం డివిజన్ కన్వీనర్ రొంగలిరాము పిలుపునిచ్చారు. శుక్రవారం మహాగర్జనకు తరలించాలని మండల కేంద్రమైన అచ్యుతాపురం సంతలో విస్త్రత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలు, రాష్ట్రంలో టీడీపీ, వైఎస్ఆర్‌సీపీలు పెట్టుబడిదారులకు అను కూలంగా పేద ప్రజలకు వ్యతిరేకంగా వ్యవ హరిస్తు న్నాయన్నారు. మార్పు తీసుకు రావ డానికి సీపీఐ, సీపీయం మార్పు తీసుకు రావడానికి నేడు విజయవాడలో లక్షలాది మందితో నిర్వహిస్తున్న మహాగర్జనకు తరలిరా వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయ కులు కూండ్రపు సోమునాయుడు, లక్ష్మి, శాంతి, సిహెచ్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కాపు భవనానికి స్థల పరిశీలన

పరవాడ:-మండలంలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కాపు భవనము నకు శుక్రవారం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్య నారయణ మూర్తి ఈ బోనంగి రెవెన్యూ పరిధి పార్మాసిటి కోలని లోస్థలమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో...

పరవాడ జడ్పీటిసీ పైల జగన్నాధరావు, పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పరవాడ తహ శీల్దార్ వెంకట శివ,వియ్యపు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన ...

కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు శివనగర్ పరిది లో 18 లక్షల వ్యయంతో 30 మిటర్ల మేర నిర్మించనున్న గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులకుఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు శుక్రవారం ఉదయం శంకు స్థాపన చేశారు. ఈమేరకు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గెడ్డ రక్షణ కూలి పొవడంతో రక్షణ గోడ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు . పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుతేదారునికి సూచించారు .కార్యక్రమంలో జీవీఎంసీ ఈ.ఈ నర్సింహరావు , వర్క్స ఎ .ఈ గుప్తా , టీడీపి అర్బన్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పొలమర శెట్టి శ్రీను , బీజేపీ వార్డు అద్యక్షురాలు బారతి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయింది

యానాం గణపతినగర్‌కు చెందిన వంటపాటి శివాజి S/o. సూర్యనారాయణకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ నెం. సివై 0420140000483 పడిపోయింది. ఈ నెల 4వ తేదీన గోపాల్ నగర్ నుండి బస్సుపై సావిత్రినగర్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది ఇది ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

వంటపాటి శివాజీ,
S/o. సూర్యనారాయణ,
డోర్ నెంబర్ 1-1-076,
గణపతినగర్, యానాం,
సెల్ నెంబర్ :9505511956
8096655682.

మురికి కూపంగా రైతుబజారు

విజయనగరం : జిల్లాలో ఎంతో ప్రజాదరణ కలిగిన ఆర్ అండ్ బి రైతు బజారుని మురికికూపంగా తయారు చేసి రైతులను, వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందులుపెడుతున్నారని లోక్ సత్తా పార్టీ నియోజక వర్గఅధ్యక్షులు అల్లంశెట్టి నాగభూషణం అన్నారు. పార్టీ నాయకులతో కలసి రైతు బజారుని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌లను రైతులు కలసి రైతుబజారుని పడగొట్టవద్దని ఎంత వేడుకొన్నా కనీసం పట్టించుకోలేదని, బాగున్న బజారును పడగొట్టి ఇప్పుడు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళా సత్తా జిల్లా ప్రతినిధి రాయి పద్మావతి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ మాటని కూడా పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు వ్యవహరించారని లోక్ సత్తా తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టేంట్ కమీషనర్ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు మత్యరాజు, శ్రవణకుమార్, అప్పారావు, పట్టణ ప్రాణాళికా విభాగం అధికారులు శోభన్‌బాబు, హరిదాసు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఎజెండాలో అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టేంట్ కమీషనర్ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు మత్యరాజు, శ్రవణకుమార్, అప్పారావు, పట్టణ ప్రాణాళికా విభాగం అధికారులు శోభన్‌బాబు, హరిదాసు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మూడువేల మంది, ఆదివారం 5వేల మంది వరకూ వచ్చే అతిపెద్ద రైతు బజారుని చిందర వందర చెయ్యడం మంచి పద్ధతి కాదని అన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే రైతులు, వినియోగదారులతో కలం ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి తాట్రాజ్ రాజారావు, బూడి సన్యాశినాయుడు, పతివాడ చంద్రరావు, పోలుపర్తి అప్పారావు,శిమ్మ శ్రీను,గురునాధం, పిఎల్ఎన్ రాజు,మధు పాల్గొన్నారు.

DMK ITI (p)

TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
Sabbavaram,
Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram,
Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు (1 సం. కలిసొచ్చును)
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram,
Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955,
7396221464

DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Govt. of India)
Sai Baba Street, Dabagardens, Visakhapatnam
S.A. 304/2018
Between:
Smt. Allapalli Padma Kumari — Applicant
And
1. Authorized Officer, Axis Bank, Southern Recovery Cell, Karumuthu Nilayam, 2nd Floor, No. 192, Anna Salai, Chennai-600002.
2. Axis Bank Limited, Rep. by its Branch Manager, Gajuwaka, Visakhapatnam.
3. Smt. Myneni Rajeswari, W/o. Late. M. Venkatabasavayya, D.No. 24-111-41, Jayanthi Regency, Chinagantyada, Old Gajuwaka, Visakhapatnam-500026. — Respondents

To,
Respondent No. 3:
Smt. Myneni Rajeswari, W/o. Late. M. Venkatabasavayya,
D.No. 24-111-41, Jayanthi Regency, Chinagantyada,
Old Gajuwaka, Visakhapatnam-500026.

SUMMONS

Whereas the applicant instituted before this Honourable Tribunal in S.A.304/2018 Under Section 17 of the Securitization and Reconstruction of Finance Assets and Enforcement of Security Interest Act, 2002 against the respondents.

The above mentioned respondent No.3 therefore hereby directed to appear before this Hon'ble Tribunal in person or through an Advocate or duly authorized agent in support of your defence to show cause on **24-09-2018 at 10:30 A.M.** before this Hon'ble Tribunal.

Take notice that in case of your default, the application will be heard and determined in your absence.

Given under my hand, the seal of this Tribunal on this day 10th September, 2018.

Registrar
Debts Recovery Tribunal
Visakhapatnam.

మినీ ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

యానాం: మత్స్యకార సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రక్షా హరికృష్ణ మినీ ఫిషింగ్ హార్బర్‌ను కేంద్ర మత్స్యశాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ రమేష్‌కుమార్, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావులు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం సావిత్రినగర్‌లో సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిధిలుగా విచ్చేసి ప్రాంరభించారు. ఈ సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ కార్యదర్శి మాట్లాడుతూ 2010 ఫిబ్రవరి 20న కేంద్ర ప్రభుత్వం రూ. 18.5 కోట్లు , పుదుచ్చేరి ప్రభుత్వం రూ. 3 కోట్లతో ఈ హార్బర్ పనులు ప్రారంభించి ఏడు సంవత్సరాలు తరువాత ఈ పనులు పూర్తిచేయడం వలన అనేక పనులు నిల్చిపోయాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిచేస్తేనే మిగిలిన పనులకు నిధులు మంజూరు చేసే అవకాశం కలుగుతుందని మంత్రి మల్లాడికి తెలిపానని దీంతో ఈ పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. రెండవ విడతలో హార్బర్‌కు రూ. 33.50 కోట్లు నిధులు ఇవ్వాలని కోరారన్నారు. ఈ పనులను త్వరతగతిన పూర్తిచేస్తే నిధులు మంజూరుచేస్తామన్నారు. పుదుచ్చేరి, కారైకల్, యానాంలలో ఐజినిక్ మార్కెట్ నిర్మాణాలకు పుదుచ్చేరి ప్రభుత్వం సిఫార్సు చేస్తే నిధులు మంజూరుచేస్తామన్నారు. మల్లాడి సభలో చేసిన ప్రతిపాధనలకు త్వరలో కేంద్ర నిధులు విడుదలచేస్తామన్నారు. యానాంను ఆనుకొని ఎపిలో ఉన్న తీరప్రాంత ప్రజలకు సేవింగ్ స్కీమ్ విడుదల చర్యలు చేపట్టాలని మంత్రి మల్లాడి కోరారరని దీనికి ప్రతిపాదనలు వస్తే నిధులు మంజూరుచేస్తామన్నారు. పెద్దపెద్ద సిటీలలో ఉన్న సదుపాయాలు యానాంలాంటి మారుమూల ప్రాంతంలో ఇన్ని ప్రాజెక్టులు చేపట్టడం ఆశ్చర్యం కల్గిస్తుందన్నారు. మల్లాడి లాంటి నాయకుడ్ని గెలుపిస్తున్న యానాం ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో మంత్రి మల్లాడి మాట్లాడుతూ తీర ప్రాంతంలోని మినీ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు వలన ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి సాధించవచ్చన్న లక్ష్యంతో 2010లో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరుచేయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నిధుల విడుదలలో జాప్యం జరగడం వలన కాంట్రాక్టర్లు పనులు వదిలివేసారని, కేంద్రంలో అధికారులను కలిసి త్వరతగతిన నిధులు మంజూరుచేస్తే పనులు పూర్తిచేస్తామని కోరడం జరిగిందన్నారు. కేంద్ర మత్స్యశాఖ సహాయ కార్యదర్శిగా డాక్టర్ రమేష్ కుమార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మత్స్యశాఖ నుండి కోట్లాది నిధులు పుదుచ్చేరికి తీసుకురావడం జరిగిందన్నారు. తెలుగు అధికారి కావడంవలన ఎంతో మేలుజరిగిందన్నారు. ఈ హార్బర్ వలన మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి మరింత మెరుగపడాలని ఎగుమతులు, దిగుమతులు ప్రారంభం మొదలవుతే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రూ. 33.50 కోట్లు విడుదల అయితే ఈ హార్బర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ హార్బర్‌కు మత్స్యకారుల సంక్షేమానికి ఎన్నో ఏళ్ళు కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే రక్షా హరికృష్ణ పేరు పెట్టాలని కాబినెట్‌లో సిఫార్సు చేసినప్పుడు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. రక్ష హరికృష్ణను స్ఫూర్తిగా తీసుకొని తాను ఎన్నికలలో రావడం జరిగిందన్నారు. వెనుకబడిన వర్గాల ప్రజలు సంక్షేమానికి రాజకీయాలలోకి రావాలని రక్ష హరికృష్ణ కోరడంవలనే తాను 1996 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్ధిగా పోటీచేసి ఆయన ఆశీస్సులతో గెలవడం జరిగిందన్నారు. ఆయన బాటలోనే తాను ప్రజలకు సేవలు అందిస్తున్నానన్నారు. నా విజయంలో ప్రొత్సాహించిన ప్రతీనాయకుడికి, ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతతో మెలుగుతానన్నారు. ఈ సభలో కేంద్ర మత్స్యశాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ రమేష్‌కుమార్‌ను దుశ్శాలవా, పూలమాల, మెమోంటాతో మంత్రి మల్లాడి ఘనంగా సత్కరించారు. వేదికను అలంకరించిన పుదుచ్చేరి టూరిజం కార్యదర్శి పార్ధిబన్‌ను, పిడబ్ల్యూడి చీఫ్ ఇంజనీర్ షణ్ముఖ సుందరం, మత్స్యశాఖ డైరెక్టర్ మునుసామి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావును, మునిసిపల్ కమీషనర్ జి గౌరీ సరోజను, ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసులను ఘనంగా సత్కరించారు. అనంతరం 128 డ్వాక్రా గ్రూపు సంఘాలకు వడ్డీ బకాయి 14లక్షల చెక్కులను మంత్రి మల్లాడి పంపిణీచేశారు.

ముఖ్యమంత్రిపై నోటీసులు ఉపసంహరించాలి

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: ఆంధ్రప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి రావలసిన నీటి వాటాను సాధించడానికి 2010లో మహారాష్ట్ర రాష్ట్రంలో గల బాబ్లీ ప్రాజెక్టు వద్ద తెలుగుదేశం కార్యకర్తలతో ధర్నా సిఎం చంద్రబాబునాయుడే ధర్నా చేయడం జరిగింది. ఆ సమయంలో రెండు రోజులు జైలులో ఉంచడం జరిగిందని అప్పుడు ఏ నోటీసులు ఇవ్వకుండా ఇప్పుడు నోటీసు జారీచేసి మహారాష్ట్రలో కోర్టుకు హాజరుకావాలని అనడం అన్యాయంమని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప కేంద్రంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఉదయం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మోదీ చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతో పాత కేసులు తిరగతోడి ముఖ్యమంత్రిపై కేసులు పెట్టి నోటీసులు ఇవ్వడం కక్షసాధించడమే అన్నారు. తక్షణం సిఎంపై కేసులు ఉపసంహరించి, నోటీసులు రద్దు చేయ్యాలని కోరారు. బిజెపి చర్యలపై దేశం మొత్తం ఆగ్రహం వ్యక్తంచేస్తున్నదని, రానున్న రోజులలో బిజెపి పతనం తప్పదని అన్నారు. దేశం మొత్తం బిజెపి ఉనికి కోల్యోక తప్పదని చినరాజప్ప ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఎంఆర్‌ఒ, ఆర్డీవో కార్యాలయాల వద్ద కార్యకర్తలతో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జడ్‌పి టిసి శివనాగరాజు, చైర్మన్ సూరిబాబురాజు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

పెద్దాపురంలో వినాయక చవితి సంబరాలు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం మరియు రూరల్ ప్రాంతాలలో గల వినాయక దేవాలయాలలో సంబరాలు అంబరాలను తాకాయి. ముఖ్యంగా భారీ విగ్రహాలను ప్రతీ కూడలిలోను ఆవిష్కరించి భారీస్థాయిలో పూజలు చేయడంతో గతంలో కంటే కొత్తగా ఉందని అనందిస్తున్నారు. పెద్దాపురం నియోజకవర్గం అంతా వినాయక సంబరాలతో కళకళలాడింది. పెద్దాపురం పట్టణంల సుమారు 16 కూడళ్ళలో పెద్ద విగ్రహాలతో పూజలు చేశారు. ఉపముఖ్యమంత్రి, హొంమంత్రి చినరాజప్ప పట్టణంలో గల భారీ విగ్రహాలన్నింటినీ సందర్శించారు. స్థానిక బస్‌స్టాండు వద్దగల కారు డ్రైవర్లు నెలకొల్పిన భారీ వినాయక విగ్రహాన్ని ఆయన సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాళాబత్తుల సాయి, చైర్మన్ రాజాసూరిబాబురాజు, విజ్జపు రాజ, శేఖర్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైనారు. డిఎస్‌పి సిహెచ్ రామారావు, సిఐ వైఆర్‌కె. శ్రీనివాసరావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

సత్యదేవుని సన్నిధిలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని స్వామివారి ధ్వజస్తంభం వద్ద వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా ప్రారంభించారు. మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో గణనాథుడిని ప్రతిష్టించారు.ఆలయ ప్రదాన అర్చకులు.పురోహితులు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి. జగన్నాధరావు, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ మరియు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

17న టిఎస్సార్ జన్మదిన వేడుకలు

16న విశాఖకు రాక

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు, రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు ఈ నెల 17న విశాఖపట్నం సిరిపురం సమీపంలోని తన బంగ్లాలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 16 మధ్యాహ్నం 12.25 గంటలకు హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రానున్నారు. 17 ఉదయం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రుల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్న అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

గుమ్మిలేరులో గ్రామదర్శిని కార్యక్రమం

ఆలమూరు : మండల పరిధి గుమ్మిలేరులో ఎంపిడిఓ ఎమ్.వి. రమణారావు ఆధ్వర్యంలో అధికారులతో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామంలో సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ముందుగా పాఠశాలలను, అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి మధ్యాహ్నం భోజనాలను పరిశీలించారు. అలాగే గ్రామ అభివృద్ధిని గూర్చి కార్యదర్శి ఎ.బి.ఎల్. నరసింహం సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సిహెచ్.మౌనిక, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ ఎమ్.పోసమ్మ, మండల ఇంజనీరింగ్ అధికారి బి.రంగనాయకులు, ఏపిఓ ఎ.వి.రామారావు, వెలుగు ఏపిఎమ్ ఎమ్.సాంబశివరావు, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, ఉపాధ్యాయులు, పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

భీమిలి డివిజన్ 14వ వార్డు రాయపాలెంలో గ్రామదర్శిని కార్యక్రమం

భీమునిపట్టణము: భీమిలి డివిజన్ 14వ వార్డు రాయపాలెంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, జోనల్ కమీషనర్ జూ. దుర్గాప్రసాద్, ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ ఇతర అధికారులు పాల్గొనారు గ్రామంలో ముందుగా జోనల్ కమీషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ 14వ వార్డులో రాయపాలెం, డెక్కతిపాలెం, రాజలింగం పేట, బ్యాంకు కోలనిలో ఇప్పటి వరకు 64 లక్షల రూపాయలు పనులు జరిగాయని, స్కూల్ బిల్డింగ్ కోసం 80లక్షలు రూపాయలు మంజూరయ్యాయని, 1కోటి 23లక్షలు రూపాయలు పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అందులో చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లికానుక ఉన్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి, మత్స్యకారులకు 50 సంవత్సరంలకు పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లుతో పాటు ఉపాధి కోసం కాపు కార్పొరేషన్ ద్వారా అనేకమందికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు అదేవిధంగా రాయపాలెంలో రాజకులకు దోబీ ఖానా, కమ్యూనిటి హాల్, అంగన్వాడీ భవనం, బ్యాంకు కోలనిలో అంగన్వాడీ భవనం, కమ్యూనిటి హాల్, అంగన్వాడీ భవనం, కాలువలు, ఎఙ రాడ్స్ పనులు జరగాలని ఇవి పూర్తి చేస్తే బాగుంటుందని స్థానికులు డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజుకు తెలిపారు. అనంతరం గ్రామంలో స్థానికులతో కలిపి గ్రామ సందర్శన చేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కెనరా బ్యాంక్

విశాఖపట్నం : కెనరా బ్యాంక్, ఎం.వి.పి. కాలనీ బ్రాంచ్ 22వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచ్ నందు అపోలో మునిచ్ వార సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని మరియు కస్టమర్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది మధుమేహం, బి.పి., రక్త పరీక్షలు, ఇసిజి, తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఆయా నివేదికలను అనుసరించి వైద్యులు తగిన సూచనలు చేశారు. కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు, డివిజనల్ మేనేజర్లు పి. చంద్రశేఖర్, జి.వి. నరసింహరావు, బ్యాంక్ సిబ్బంది మరియు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు బ్రాంచ్ మేనేజర్ జె.వి. శేషగిరి రావు, బ్రాంచ్ సిబ్బందిని అభినందించారు.

గణపతి నవరాత్రుల సందడిలో పల్లెలు

ఆలమూరు : ఆలమూరు మండలంలోని గ్రామాలలో గురువారం నుండి ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలతో సందడి ఏర్పడింది. మండలంలో పలు గ్రామాలలో వీధి వీధినా మండపాలు నిర్మాణం చేసి వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి అందంగా అలంకరించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రం ఆలమూరు మెయిన్‌రోడ్ లో వేంచేసియున్న గణపతి ఆలయం వద్ద పర్యావరణ పరిరక్షణకై 14 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఈ విగ్రహం అందరినీ ఆకర్షిస్తుంది. ఈనెల 13 నుండి 23వరకు ఈ నవరాత్రి ఉత్సవాలు జరుగునని. ఈ నెల 23 ఉదయం 8గంటలకు బాణా సంచాతో భారీ ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమం జరుగునని కమిటీ వారు తెలిపారు. ఈ నెల 26న ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు, భక్తులెల్లరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు.

ఘనంగా హిందీ బాషా దినోత్సవ వేడుకలు ...

కంచరపాలెం: జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార వద్ద హిమ జ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు హిందీ బాష పై అవగహన సదస్సు నిర్వహించి పలు పాఠశాలల విద్యార్థులకు హిందీ ప్రాముఖ్యతను వివరించారు. హిందీ వలన లభించే ఉపాధి అవకాశాలగురించి తెలియపరిచారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇప్పటికే తమ సంస్థ ద్వార పలువురికి స్పొకెన్ హిందీ బాష పై శిక్షణను ఇస్తున్నామని వివరాలకు 9010314089 నంబర్ కు సంప్రదించవచ్చని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ కే.హిమశ్రీ పర్యవేక్షించారు.

ప్రజా చైతన్యంతోనే.. దోమలకు అడ్డుకట్ట

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం: దోమలను తరిమికొడదామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు, ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నట్లు వెల్లడించారు. దోమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్యాగింగ్ చేపట్టాలని, మురుగుకాల్వలు, గెడ్డల్లో పూడిక తొలగించాలన్నారు. వీధులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజాచైతన్యంతోనే దోమలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బర్రి కోదండం, దాసన సత్యనారాయణ, బాపూ ఆనంద్, రామానంద్, బెహరా శ్రావణీ, చిన రెహమాన్, గనగళ రామరాజు, లక్ష్మీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వివిధ రూపాలలో కొలువు తీరిన గణనాధులు..

పూర్ణామార్కెట్ దరి చిలకపేటలో..

పాతపోస్టాఫీసు వద్ద షిరిడిసాయి రూపంలో..

కనకమహాలక్ష్మి గుడి ప్రాంగణంలో..

కురుపాం మార్కెట్ ప్రాంతంలో..

ఏవిఎన్ కాలేజీ వద్ద నిలిపిన గణనాధుడు

రెల్లివీధిలో నెలకొల్పిన గణనాయకుని విగ్రహం

వెలంపేట ప్రాంతంలో యువత నెలకొల్పిన గణేశుని విగ్రహం

ఫిషింగ్ హార్బర్ డౌన్ సున్నపు వీధిలో..

పాపాహోంలో వినాయకచవితి వేడుకలు

విశాఖపట్నం: సూర్యాబాగ్ దరి పోలీస్ బ్యారెక్స్‌లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహానికి పూలమాల వేసి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ ముఖ్య అతిధిగా విచ్చేసిన మహేష్‌చంద్ర లడ్డాకి పాపాహోం నిర్వహిస్తున్న తీరును వివరించారు. పాపాహోం బాలలు నిర్వహించిన వినాయకచవితి పూజలకు విచ్చేసిన మహేష్‌చంద్ర లడ్డాకి కృతజ్ఞతలు తెలిపారు. సాంబ్రీపదాయ రీతిలో నిర్వహించిన వినాయకచవితి వేడుకలలో పాపాహోం బాలలు, సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, పాపాహోం కార్యవర్గ సభ్యులు డి.సూర్యప్రకాశరావు, వి.రాజ్యలక్ష్మి, ఎండి.షంషుద్దీన్, పాపాహోం మీడియా ఇన్‌ఛార్జి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయకచవితి వేడుకలలో పాల్గొన్న ముఖ్య అతిథి మహేష్‌చంద్ర లడ్డా తదితరులు

మండలంలో వినాయక సంబరాలు

అనంతగిరి : అనంతగిరి మండలంలో భక్తి శ్రద్ధలతో వినాయకుడు పూజలు నిర్వహించారు.

పళ్ళు, కాయలు, లడ్డు, మారాడు, సీతాపాలలుతో వినాయకుడికి నైవేద్యం సమర్పించారు. గత సంవత్సరం

కంటే ఈ సంవత్సరం వినాయకుడి పూజలో భక్తులు ఘనంగా నిర్వహించారు.పిల్లలు పెద్దలు గానేశ్వరుని భక్తి శ్రద్ధలతో మనసారకొలిచి భక్తిని చాటుకున్నారు.అలాగే మండలంలో ఏన్నాడులేని విధంగా గిరిజనులు కేవలం ఎప్పుడు సాంప్రదాయ కొండ దేవతలుతో పూజించే గిరిజనులు గిరిజన గ్రామాలలో వాడవాడలో వినాయకుడుని ఆదివాసీ నృత్యాలతోపూజించి భక్తిని చాటు కుంటున్నారు అందులో భాగంగా అనంతగిరి మండలకేంద్రంతో పాటు ములియ గూడా టోకురు సింగర్భ భీంపోలుపంచాయతీ భీంపోలు గ్రామంలో మూడు వీధులకు మూడు వినాయక బొమ్మలు తెచ్చి భక్తి శ్రద్ధలతో వినాయకుడి ని కొలువు స్తున్నారుఎన్నడు అనంతగిరి మండలంలో ఇంత ఎక్కువగా వినాయకుడి విగ్రహాలు తెచ్చి పూజలు చేయడం జరుగలేదు ఇలాచేయడం చాలా సంతోషించతగ్గవిషయం పెదకోట కోండిబా పంచాయతీ కేంద్రాలలో భక్తిశ్రద్ధతో గిరిజనులు వినాయక సంబరాలు చేసు కోవడం మాకెంతో ఆనందంగా ఉందని పూజచేయడం వలన మాపిల్లల చదువులో సరస్వతి కరుణ కటాక్షం ఉంటుందని భక్తులు తెలిపారు.

40 అడుగుల వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ గణబాబు

కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది రైల్వే క్వాటర్స్ వద్ద యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన 40 అడుగుల ఎత్తులో సూర్యనారాయణ స్వామి వారి అవతారంలో ఎర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు దర్శించుకున్నారు. ఈమేరకు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని తీర్థ ప్రసాదం స్వీకరించారు .కార్యక్రమంలో యూత్ అసోషియేషన్ సభ్యులు టీడీపి అర్బన్ జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాస రావు , వార్డు మాజీ కార్పొరెటర్ పి.వి నర్సకుమారి, టీడీపి వాణిజ్య విబాగం సభ్యులు డి.వి శ్రీను స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో

మెగా జాబ్ మేళా

విశాఖపట్నం: స్థానిక విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో నేడు శనివారం జెకెసి ఆధ్వర్యంలో ఏపీఎస్ఎస్‌డిసి మరియు టీఎంఐ గ్రూపు సమన్వయంలో మెగా జాబ్ మెళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శోభారాణి తెలిపారు.

ఈ మెగా జాబ్‌మేళాలో 13 కంపెనీలు పాల్గొంటున్నాయి.

ఈ ఉద్యోగాలలో స్త్రీ, పురుషులు ఇరువురూ పాల్గొనవచ్చు.

10వ తరగతి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ డిప్లమా (మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఆటో మొబైల్) మరిన్ని వివరాలకు జెకెసి సమన్వయకర్త పి. పద్మప్రియ, జెకెసి మెంబర్ డి. ప్రజ్ఞలను సంప్రదించ వలసిందిగా ఆ సంస్థ తెలియజేసింది.

ఫోన్ నెం. 8074907910గా తెలియజేశారు.

ఉద్యోగరథం
UDYOGARATHAM
MEGA JOB DRIVE
TMI e2E Academy Private Limited
e-Van
HP
CMR
Cell Point
VARUN
Flipkart
infra
INNOV

వినాయకుని పూజలో పాల్గొన్న కె.కె.రాజు

విశాఖపట్నం : వినాయక చవితి సందర్భంగా 33 వార్డు తాటిచెట్లపాలెం లో శ్రీ సాక్షి మహాగణపతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వినాయకున్నీ గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ వై.యెస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు. ఉత్సవాలు ఈ వేడుకలు 9 రోజులు పాటు నిర్వహించనున్నట్లు నిర్వహికులు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు , వై.యెస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళ శ్రీను, ఆళ్ళ శివగణేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు జీరు గోపి, బోరా ప్రసాద్ రెడ్డి, రేబాక మహేష్, సుంకరి జగదీష్, ఆళ్ళ గోపి, జీరు అప్పలరెడ్డి రేబాక శ్రీను, గాలి ప్రసాద్, చిన్న, బి.గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

దేవుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్

విశాలాక్షినగర్: వినాయకుని యొక్క కరుణా కటాక్షములు విశాఖ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వినాయక చవితి సందర్భంగా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా స్థానిక విశాలాక్షినగర్ 6వ వార్డులో జరుగుతున్న వినాయక మహోత్సవాలలో వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి మహోత్సవములు భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని కమిటీ వారికి తెలియజేశారు. ఆ దేవదేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని వంశీకృష్ణ శ్రీనివాస్ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బి. సునీల్, నల్ల రవి, కొండమ్మ, విజయ్, శివరామకృష్ణ, భార్గవ్, సాయికృష్ణ, సందీప్, భీమారావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా నగరంలో వివిధ వినాయక ప్రతిమలను నగర నాయకులు దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గణనాధుడు, విఘ్న వినాయకుడు ప్రజలకు సర్వ విఘ్నాలను తొలగించాలని ప్రముఖులు కోరుకున్నారు.

గణనాధునికి ప్రీతికరమైన దూర్వాలతో అష్టోత్తర శతనామాలు, మరియు సహస్ర నామాలతో వినాయకుని భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు.

నగరంలో వివిధ రూపాలలో కొలువు తీరిన గణనాధులను వివిధ రూపాలలో దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా అందరూ తరలి వెళ్లారు.

రెడ్ స్టార్ ఆధ్వర్యంలో

ఒక్కరోజు వినాయక నిమజ్జనం

సింహాచలం: 72 వార్డు లో పరిధిలో ఒక్కరోజు వినాయకుడు గా గత 12 సంవత్సరములు గుర్తింపు పొందిన రెడ్ స్టార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వినాయక నిమజ్జనం సాయంత్రం సంధ్య వేళలో జరిగింది. అడివివరం కాపుదెబ్బ ప్రాంతం ఉదయం నుండి పలు సంస్కృత కార్యక్రమములుతో వినాయకుని గోశాల ప్రాంతం నుండి వినాయక విగ్రహం ఊరేగింపుగా తీసికొని రెడ్ స్టార్ యూత్ వారు తీసికొని వచ్చారు. సాయంత్రం 4 గంటలు నుండి అనుపు మహొత్సనం వినూతనంగా సంస్కృత కార్యక్రమాలుతో చేశారు. ఈ కార్యక్రమంలో పులివేశాలు, అమ్మవారి వేషాలు, మైసమ్మ డాన్స్, బేతాళు డాన్స్, టాల్ డాన్స్ వేషాలు, తీన్మార్, పలు కార్యక్రమంలతో ఎంతో ఆహ్లదకరంగా పలువురు చూసి ఆనందించారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం రెడ్ స్టార్ యొక్క గొప్పతనం. ఈ నిమజ్జనంకు చుట్టు ప్రక్కల ప్రాంతాలు నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. నిమజ్జనం కు టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్, 72 వార్డు అధ్యక్షులు పి. వి. నరసింహం, ఉపాధ్యక్షులు లంక సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు లండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలు తొలగించు గణపయ్యా

ఆది పూజ్యుడు గణపయ్య సేవకు సాంప్రదాయబద్ధంగా తెలుగుదనంతో తరలి వస్తున్న మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి.

ప్రజలంతా సుఖశాంతులు కలిగి, స్నేహభావంతో మెలగాలి విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న నగర ప్రముఖులు

గణపతి నవరాత్రుల సందర్భంగా విశాఖపట్నం వాల్తేరు అప్‌ల్యాండ్ వద్ద రాజగణపతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన సంపత్ వినాయగర్

వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న

వైకాపా విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు దంపతులు

విశాఖపట్నం : స్థానిక 34వ వార్డులో గల తారకరామ నగర్‌లో స్థానిక యువత ఏర్పాటు చేసిన వినాయకుని శుక్రవారం వైకాపా జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో చొక్కాకుల యువసేన అధ్యక్షుడు, దాసు, ఈశ్వరరావు, నర్సింగ్, సిహెచ్. రామకృష్ణ, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖపట్నం : షోడశ గణపతులు విఘ్నాధిపతి అయిన వినాయకుడిని మనం పదహారు రూపాల్లో పూజిస్తుంటాము. నిజానికి వినాయకుడికి 32 రూపాలున్నాయనీ, వీటిలో 16 మాత్రం అత్యంత ప్రముఖమైనవని పెద్దలు చెబుతారు.ఈ 16 రూపాలలో ఒక్కో రూపానిదీ ఒక్కో విశిష్టత. ఏ రూపమైనా గణపతిని పూజించిన రూపంలో ఆ గణపతి వరాలు ప్రసాదిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నగరంలో వివిధ ప్రాంతాలలో గణనాయకుని వివిధ రూపాలలో దర్శనం చేసుకుంటుంటారు.

ఇందులో భాగంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ (జడ్జి కోర్టు ఎదురుగా) పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సహజంగా దొరికే 125 కిలోల హరిద్రాణ (పసుపుకొమ్ములు) వినియోగించి ప్రతిమను తయారు చేయించి నిలపడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం 9 రోజుల పాటు పూజా కార్యక్రమాలు జరుపబడునని మరియు ప్రసాద వితరణ కూడా ఉంటుందని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా హరిద్రాణ గణపతిని దర్శించుకున్నారు.

విశాఖ ఉక్కుకు 'రాజభాషా కీర్వి పురస్కార్'

గాజువాక : ఆర్ఐఎన్ఎల్-విశాఖ ఉక్కు కర్మాగారానికి ఉపరాష్ట్రపతి 'రాజభాషా కీర్వి పురస్కార్' లభించింది. ప్రతిష్టాత్మక ఈ పురస్కారాన్ని భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు శుక్రవారం హిందీ దివస్ సందర్భంగా ఆర్ఐఎన్ఎల్-వీఎస్పీకి అందజేశారు. న్యూఢిల్లీ వైజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. 2017-18 సంవత్సరానికి ప్రథమ బహుమతికి ఆర్ఐఎన్ఎల్ - విశాఖ ఉక్కు కర్మాగారం ఎంపిక కావడం విశేషం. సీఎండీ పి.రాయ్‌చౌధురి, భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులుమీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఈ అవార్డు పరిశ్రమ కీర్తికిరీటంలో మణి మకుటమని అభివర్ణించారు. అధికార భాషా వికాశానికి ఆర్ఐఎన్ఎల్ కృషి చర్విత చరణమన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇది బహుముఖంగా తోడ్పాటు నిస్తుందన్నారు. కేంద్ర హెూమ్‌శాఖా మంత్రి రాజనాథ్‌సింగ్ ప్రభృతులు ఈ కార్యక్రమంలో హాజరైనట్టు ఆర్ఐఎన్ఎల్ కార్పొరేటర్ కమ్యునికేషన్ విభాగం కార్యాలయాధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విషజ్వరాలు తగ్గుముఖం పడుతున్నాయి

విశాఖపట్నం: జోన్-1 పరిధిలో విషజ్వరాలు తగ్గుముఖం పడుతున్నట్లు రాష్ట్రమానవవనరుల శాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటవజోన్ 5వ వార్డులో హెచ్.యస్.ఎల్ లే అవుట్ రేకాన్ రెసిడెన్సీ , బృందావన్ నగర్ కాలనీలలో ఇద్దరు జ్వర బాధితుల గృహాలను సందర్శించి పరామర్శించారు. జ్వరాల నిర్మూలన, నివారణ కోసం వార్డు బృందాలు చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా ఉన్నట్లు వివరించారు. ప్రజలు ఇంటిని, బయట, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని దోమల వ్యాప్తి అరికట్టడంలో బాగస్వాములు కావాలని కోరారు. అన్ని వ్యాధులు డెంగ్యూ కాదని, విషజ్వరాలను కూడా డెంగ్యూగా పరిగణించడం పట్ల ఆశ్వర్యం వ్యక్తం చేశారు. జ్వరం వచ్చిన వెంటనే పరీక్ష చేసుకొని చికిత్స తీసుకోవాలని పేర్కోన్నారు. ఒకటవ జోన్‌లో జూలైలో 51, ఆగష్టులో 36, సెప్టెంబరులో మూడు కేసులు నమోదైనట్లు మంత్రి స్పష్టం చేస్తూ దోమలనివారణ, నిర్మూలన చర్యలు సంతృప్తికరంగా ఉన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా వార్డు స్థాయి బృందాలు అన్ని గృహాలను సందర్శించి సర్వయిలెన్స్ చేస్తున్నారని, ప్రతి ఇంటిని స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నారని పేర్కోన్నారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ నగరంలో తీసుకొంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం వాంబేకాలనీ, సుద్ద గెడ్డలలో పొదలు తొలగించడం, మురుగునీటి ప్రవాహానికి తీసుకొంటున్న చర్యలు తెలిపారు. పర్యటనలో జోన్ 1 ప్రత్యేక అధికారి సోమన్నారాయణ, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఇ.ఇ ఉదయ్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్‌డా. యస్.జయరాం, జోనల్ సిబ్బంది, వార్డు సిబ్బంది పాల్గోన్నారు.

చదవండి
చదివించండి
విజయభాను

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

బిజెపికి ప్రజలే బుద్ధి చెబుతారు

- బాబ్లీ ప్రాజెక్ట్ ఎత్తు పెంచడం అన్యాయమే
- సీఎంకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌పట్ల ఉద్యమిస్తాం
- రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు

కంచరపాలెం : మహారాష్ట్రలో నిర్మించనున్న బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచడం అన్యామని తెలియజెప్పేందుకు నిరసన వ్యక్తం చేస్తూ ఆంధ్రా నుండి బయలు దేరిన అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం 37వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్‌లో తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీ మీటింగ్ నిర్వహించారు. ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు మాట్లాడుతూ మహారాష్ట్రలో నిర్మించనున్న బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచడం వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిపడినంత నీరు అందదని తెలియజేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ముఖ్యమంత్రి, నాయకులను ఆ ప్రభుత్వం పోలీసులచే అరెస్టు చేయించడం తీవ్ర అన్యాయమని అన్నారు. అప్పటి కేసును ఇప్పుడు తిరగదోడి బాబుపై అరెస్టు వారెంటులు ప్రకటించడం అన్యాయమని పేర్కొన్నారు. దీనిపై అప్పుడు లేని అరెస్టులు, కోర్టు కేసులు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలైన తరువాత బిజెపి ప్రభుత్వం కేసును తిరగదోడి మంత్రులకు, ముఖ్యమంత్రికి అరెస్టు వారెంటులు ఇప్పుడు జారీ చేయడం అన్యాయమని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సదస్సు మహిళా అధ్యక్షురాలు యాగాటి ఆదిలక్ష్మి ఇంటి వద్ద జరిగింది. మనరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థం అయ్యేలా తెలియజేయాలి అని కార్యకర్తలకు తెలియజేసారు .వార్డులో ఉన్న శానిటరీ , విద్యుత్ , మంచినీటి , మరియు డెంగ్యూ ,మలేరియా సమస్యలపై చర్చించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణస్వామి ,వార్డు తెలుగు దేశం పార్టీ కమిటీ సభ్యులు , కార్యకర్తలు , మహిళలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

GOTHSONS
Auspicious Discounts and
EXCHANGE MELA
60% DISCOUNT EXCHANGE MELA
PUJA ARTICLES upto 20% OFF
WATER PURIFIERS BRING ANY ELECTRICAL APPLIANCE AND AVAIL UPTO ₹ 3500/- OFF ON exchange
COPPER BOTTLES upto 30% OFF
upto 60% OFF ON EXCHANGE
COMBO FESTIVAL Chimney and Gas Stove / HOB upto 50% OFF
COOKER Mixer Grinder + Pressure Cooker OFFER PRICE -2,018/-
QUEENS COMBO 18,999/-
DINING JOY 50% OFF 30% OFF FREE
COZY SOFA OFFER 19,999/-
GOODWILL SINCE :1946 BEST RATES... BEST SERVICE...
★ Stainless Steel ★ Kitchenware ★ Home Appliances ★ Furniture ★ Crockery Items ★ Gift Articles ★ Electricals ★ Gas Stoves & many more...,
EASY EMI ON Rs.4000/- ONWARDS
BAJAJ FINSERV
GOTHSONS Gothsons Shopping Mall, Opp. Waltair Club, Siripuram Road Visakhapatnam. Ph : 0891 - 6646331/34/35
10-1-31, Beside Sampath Vinayaka Temple, Asilmetta ✆ 6646335/37
1-39-39/1, Plot No.26, Sector-3, MVP Colony ✆ 6455777
57-1-23, Opp. Rythu Bazar, Kancharapalem Main Road ✆ 6569555
NAD Kotha Road, Opp. Bhashyam School, Butchirajupalem ✆ 6161555

For a comfortable and affordable stay in the heart of the city
Facilities:
- 22 A.C. Rooms
- Mini A.C. Conference Hall
- Tv & Telephone available in all Rooms
- Standby Generator Power
- Laundry & Dry Cleaning
- 24hrs Hot & Cold Water
- Travel Assistance
- Lift Facility

HOTEL VIJAYABHANU

Tariff	Non A/c.	A/c.
Single Occupancy	600/-	850/-
Double Occupancy	800/-	950/-

Opp : C.M.R. Shopping Mall, Near Jagadamba Centre,
Visakhapatnam - 02. Ph : 2709799, 2709299, Ct : 98665 49555

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com